సంపుటి: 1 | సంచిక: 269 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in శుక్రవారం, 28 ఏప్రిల్ 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

100 సీట్లు మనవే!

టీఆర్ఎస్ ప్లీనరీలో సీఎం కేసీఆర్

- దేశమే ఆశ్చర్యపోయే విధంగా ప్రగతి సాధించాం
- అవినీతి ఎమ్మెల్యేలకు కేసీఆర్ వార్నింగ్
- పల్లె నిద్రతో జనంతో మమేకం కావాలని హితవు
- క్యాడర్‌లో అసంతృప్తిని తగ్గించే చర్యలకు ఆదేశం

హైదరాబాద్ ఏప్రిల్ 27 (యదార్థవాది) తెలంగాణలో బిఆర్ఎస్ మరోమారు ప్రభంజనం సృష్టించబోతోందని సీఎం కెసిఆర్ సృష్టం చేశారు. మళ్లీ గులాబీ పార్టీదే అధికారమని తేల్చి చెప్పారు. వచ్చే ఆ సెంబ్లీ ఎన్నికల్లో వందకుపైగా సీట్లు సాధిస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సృష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్లీనరీలో కేసీఆర్ మట్లాడారు. ఈ సందర్భంగా ప్లీనరీకి హాజరైన ప్రతినిధులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. 'మొదటి ఆ సెంబ్లీ ఎన్నికల్లో 63, రెండో ఆ సెంబ్లీ ఎన్నికల్లో 88 సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో 100కుపైగా సీట్లు గెలుస్తున్నామని చెప్పారు. నియోజకవర్గం వారీగా ప్రభుత్వం నుంచి కూడా ఇద్దరు నాయకులు బాధ్యతలు తీసుకోవాలి. పల్లెనిద్ర వంటి కార్యక్రమాలతో జనంతో మమేకం కావాలి. కరెంటు, రోడ్లు, ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయం, పశుసంపద, మత్స్య సంపద ఇలా ప్రతీ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశమే ఆశ్చర్యపోయే ప్రగతిని నమోదు చేసిందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతిని చూసేందుకు మహారాష్ట్ర వాళ్లు సొంత బండ్లేసుకుని వచ్చి చూసిపోతున్నారు. క్యాడర్‌లో అసంతృప్తిని తగ్గించే చర్యలు చేపట్టండి. ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడం, ప్రజలతో కమ్యూనికేషన్స్ పెంచుకోవడం, నిత్యం ప్రజల్లో ఉండేలా మిగతా 2లో..

లిక్కర్ కేసు విచారణకు సిట్ ఏర్పాటు చేయండి

మహిళలను ఈడీ కార్యాలయానికి పిలిచి విచారణ చేయవచ్చా!.. సీనియర్ న్యాయవాది సిబల్ పిటిషన్

న్యూ ఢిల్లీ ఏప్రిల్27(యదార్థవాది) ఈడీపై ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్‌ను త్వరగా విచారణ చేపట్టాలని జస్టిస్ రస్తోగి ధర్మాసనం ముందు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మెన్షన్ చేశారు. మహిళలను ఈడీ కార్యాలయానికి పిలిచి విచారణ చేయొచ్చా అని అంశాన్ని సవాల్ చేస్తూ గతంలో కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వచ్చే సోమవారం కవిత పిటిషన్ విచారించాలని ధర్మాసనానికి కపిల్ సిబల్ విజ్ఞప్తి చేశారు. అభ్యర్థనను పరిశీలిస్తామని జస్టిస్ రస్తోగి ధర్మాసనం తెలిపింది. ఈడీపై ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టులో గత నెలలో విచారణ జరిగింది. కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను మూడు వారాల పాటు వాయిదా వేసింది. మహిళలను ఈడీ కార్యాలయానికి పిలిచి విచారణ జరిపే విషయంలో గతంలో దాఖలు చేసిన నళినీ చిదంబరం పిటిషన్‌కు సుప్రీంకోర్టు ట్యాగ్ చేసింది. కవిత తన పిటిషన్‌లో సరికొత్త అభ్యర్థన చేశారు. మద్యం పాలసీ కేసు విచారణ కోసం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ సిట్ ఏర్పాటు చేయాలని కోరారు. సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, విక్రమ్ చౌధురి కవిత తరఫున వాదనలు వినిపించారు. ఈడీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మిగతా 2లో..

చేయూతతో...

9 లక్షల మందికి స్వయం ఉపాధి

చేయూత లబ్ధిదారులకు నాలుగేళ్ల పాటు ఆర్థిక సహాయం

చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం ద్వారా జీవనోపాధి

పంచాయితీరాజ్‌పై సిఎం జగన్ సమీక్ష

అమరావతి ఏప్రిల్27 (యదార్థవాది) మహిళల స్వయం సాధికారిత కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. చరిత్రలో లేని విధంగా మహిళా సాధికారత కోసం ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని ఆయన అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మహిళల స్వయం సాధికారిత కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని సీఎం చెప్పారు. చేయూత, ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం లాంటి పలు పథకాల ద్వారా వారికి జీవనోపాధి కల్పించే మార్గాలను మరింత విస్తృతం చేయాలని అధికారులను జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారు. చేయూత కింద అర్హత మిగతా 2లో..

1 నుండి వేసవి సెలవులు

విజయవాడ ఏప్రిల్ 27 (యదార్థవాది) ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలలకు వేసవి సెలవులుప్రకటించారు. అన్ని యాజమాన్యాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాలలకు మే 1 నుంచి వేసవి సెలవులు ప్రకటిస్తూ పాఠశాల విద్యా కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఏప్రిల్ 30న ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పాఠశాలలకు సెలవులు ప్రకటించినట్లు అయింది. జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభమవుతాయి. అయితే పాఠశాలలకు మొత్తం 43 రోజులు వేసవి సెలవులు ఇచ్చారు.

రైతులు ఆగమవుతున్నా పట్టింపులేని సర్కార్

ప్రభుత్వ తీరుపై ఎంపీ అర్వింద్ మండిపాటు

హైదరాబాద్ ఏప్రిల్ 27 (యదార్థవాది) రాష్ట్రంలోని రైతాంగం అతలాకుతలం అవుతున్నా, వాతావరణ శాఖ ముందు నుంచే హెచ్చరిస్తున్నా, రాష్ట్రంలో పాలన కరువైందని బిజెపి ఎంపీ ధర్మపురి అర్వింద్ విమర్శించారు. ఆత్మీయ సమ్మేళనాల పేరుతో అధికార పార్టీ లీడర్లు ద్యాన్యులు చేస్తున్నారని ఆయన విమర్శించారు. రైతాంగం అంతా మునిగి పోతుంటే వీళ్లు మాత్రం ఫామ్ హౌస్ లు చూసుకుంటున్నారని మిగతా 2లో..

బిచ్చగాళ్లకు అమ్మేందుకు

బాలుడు కిడ్నాప్

ఎట్టకేలకు తల్లిదండ్రుల వద్దకు చేర్చిన పోలీసులు

2లో..

పెన్సిల్వేనియాలో దీపావళి సెలవు

సెనేటర్ నికిల్ సవాల్ ట్వీట్

పెన్సిల్వేనియా ఏప్రిల్ 27 (యదార్థవాది) హిందువులు ఎంతో వైభవంగా జరుపుకునే దీపాల పండుగ దీపావళికి రోజురోజుకు అంతర్జాతీయంగా ఆదరణ పెరుగుతోంది. ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాల్లో లక్షలాదిగా సెటిలైన భారతీయుల కోసం అక్కడి ప్రభుత్వాలు సెలవులు సైతం ఇస్తున్నాయి. ఇక అగ్రరాజ్యం అమెరికాలో మిగతా 2లో..

తెరుచుకున్న బద్రీనాథ్ తలుపులు

డెహ్రాడూన్,ఏప్రిల్27 (యదార్థవాది) ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ఆలయాన్ని తెరిచారు. ఛార్‌ధామ్ యాత్రలో భాగమైన ఆ ఆలయంలో నేటి నుంచి దర్శనాలు ప్రారంభం అయ్యాయి. ఉదయం 7.10 నిమిషాలకు ఆలయాన్ని మిగతా 2లో..

పోలవరంపై జగన్‌వి అబద్ధాలు

- పోలవరం ప్రాజెక్టు ఎత్తును 41.15కు తగ్గించడం దారుణం
- పోలవరం అథారిటీ అనుమతులు లేకుండా 2,030 కోట్లు విడుదల
- ఇది పెద్ద అవినీతి అన్న జనసేన నేత నాదెండ్ల
- వచ్చే నెలలో పవన్ పోలవరం సందర్శన



భీమవరం ఏప్రిల్27 (యదార్థవాది) పోలవరం ఆంధ్ర రాష్ట్రానికి జీవనాడి అని జనసేన పీపీసీ చైర్మన్ నాందెండ్ల మనోహర్ అన్నారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేసేసిందని తెలిపారు. 45.72 మీటర్లు ఎత్తు ఉండాల్సిన పోలవరం ప్రాజెక్టును 41.15కు మొదటి దశలో పూర్తి చేస్తామని అనడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సీరియస్ అయితే ప్రాజెక్టు మరమత్తు కోసం 2,030 కోట్ల రూపాయలు పోలవరం అథారిటీ నుంచి సాంక్షన్ రాకపోయినా జీవో విడుదల చేయడం అవినీతి కాదా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం భీమవరంలో వెంకట సాయిబాబా ఆలయాన్ని సందర్శించిన నాదెండ్ల ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ మొన్న పవన్ కళ్యాణ్, తాను చేసిన ధర్లోపర్యటనలో కొన్ని ఆసక్తికరమైన విషయాలు మిగతా 2లో..

రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష

హైదరాబాద్ ఏప్రిల్ 27 (యదార్థవాది) కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా కాంగ్రెస్ నేతలు గాంధీభవన్‌లో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. గురువారం దీక్ష ప్రారంభమైంది. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ దీక్షలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ అధ్యక్షురాలు, ఎంపీ మీనాక్షి నటరాజన్ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, మాజీ పీసీసీ అధ్యక్షులు వీహెచ్ , మాజీ ఎమ్మెల్యే కోదండ రెడ్డి, పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ చిన్నారెడ్డి పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ తన అధికార నివాసాన్ని ఖాళీ చేస్తున్న సమయంలో దేశంలోని ప్రజలు కంటతడి పెట్టారన్నారు. స్వాతంత్రం కోసం మిగతా 2లో..

గురువారం రాత్రిన అతని ప్రయాణం కోసం తన మిత్రులందరి తో తెల్లవారుజాము ఇంటి ముందు ఉన్న సమయంలో ఆమె కొడుకు రాంప్రసాద్ ఇంటిముందు ఆడుకుంటూ రోడ్డు మీదుకు వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన జెల్లి శ్రీదేవి (35) బాలున్ని కిడ్నాప్ చేసి ఆమె ఠేరి రూములతో చుట్టుకొని ఖుజం మీద ఎత్తుకొని ఒక ప్యాసింజర్ ఆటో రాగానే అందులో ఎక్కించుకొని పోతుండగా బాలుని తల్లి, తన వెంకటేశం చూసి గట్టిగా కేకలు వేశారు. రోడ్డుపైన ఉన్నవారు గమనించి మెహర్ సైకిల్ పై బాలుని తాతను తీసుకొని బాలుని గురించి ఎంత వెతికినా దొరకక పోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని కిడ్నాప్ చేసిన మహిళను పట్టుకొని బాలున్ని అతని తల్లిదండ్రులకు అప్పగించారు. పోలీసుల విచారణలో బాలుని బిడ్డగాళ్లకు అమ్మడానికి కిడ్నాప్ చేసినట్లు కిడ్నాపర్ శ్రీదేవి తెలిపింది. మరింత సమాచారం కోసం దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై అంజయ్య తెలిపారు.

తెరుచుకున్న... బద్రీనాథ్ తలుపులు

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక పూజలు నిర్వహించి తెలిచారు.సుమారు 15 క్వింటాళ్ల బంతి పువ్వులతో ఆలయాన్ని డెకరేట్ చేశారు. ఆర్మీ బ్యాండ్, జై బద్రీ జయఘోష ధ్వనుల మధ్య ఆలయాన్ని తెరిచారు. భారీ సంఖ్యలో భక్తులు దర్శనం కోసం క్యూ కట్టారు. దీంతో చార్‌ధామ్ యాత్ర ప్రారంభం కానుంది.

పోలవరంపై జగన్‌వి అబద్ధాలు

మొదటిపేజీ తరువాయి...

బయటపడ్డాయన్నారు. పోలవరం పూర్తయిపోతుందని మభ్యపెట్టడాన్ని ముక్తకంఠంతో ఖండించారన్నారు. లక్ష కుటుంబాలు నిర్వాసితులైతే ప్రభుత్వం కేవలం 24 వేల కుటుంబాలకే పది లక్షల చొప్పున ఇచ్చి, రెండు దురుపుకుంటూనే ఉన్నారని మండిపడ్డారు. రాబోయే నెలలో పోలవరం ప్రాజెక్టును పవన్ కళ్యాణ్ సందర్శిస్తారని తెలిపారు. అదే రోజు సాయంత్రం కొమ్మారులో భారీ బహిరంగ సభ ఏర్పాటుచేసి రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత మోసం చేసిందో తెలియజేయనున్నట్లు చెప్పారు. పోలవరం విషయంలో ప్రభుత్వ చర్యలు కేవలం రాష్ట్ర ప్రజల్ని, రైతుల్ని, మధ్యపెట్టే విధంగా మాత్రమే ఉన్నాయన్నారు. జనసేన పార్టీ పోలవరం నిర్వాసితుల, రైతుల పక్షాన ప్రత్యేక పోరాటం చేస్తుందని తెలిపారు. 45.72 మీటర్లు ఎత్తు ఉందాల్సిన పోలవరం ప్రాజెక్టును 41.15 కు మొదటి దశలో పూర్తి చేస్తామని అనడం ప్రజలను మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. వచ్చే నెలలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోలవరం ప్రాజెక్టు సందర్శిస్తారని, ఆ పర్యటనతో పూర్తి స్థాయిలో వర్షించి పథ్య సమాచారంతో వాస్తవాలు ప్రజల ముందు పెడతామన్నారు. అదే రోజు సాయంత్రం కొమ్మారులో భారీ బహిరంగ సభ ఏర్పాటుచేసి రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత మోసం చేసిందో తెలియ జేస్తామని వివరించారు. రాష్ట్ర విభజన సందర్భంలో మన జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించడంతో గొప్ప ప్రాజెక్టు నిర్మాణం జరుగుతుందని ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఉభయ గోదావరి జిల్లాల్లో 10 లక్షల ఎకరాలకు సాగునీరు, 660 గ్రామాలకు తాగునీరు అందుతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా అంకిత భావంతో పని చేసే మన రైతులు అభివృద్ధిలో రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలకంటే ముందంచుతారని నమ్మారు. ముంపు ప్రాంతాల ప్రజలు పరదల సమయంలో ఈ ప్రభుత్వం నుంచి సరైన సందన లేక అల్లాడుతున్నారు. 11 రోజుల పాటు ఆ ప్రాంతాల్లో కరెంటు లేదు. జనసేన పార్టీ నాయకులు ఆ ప్రాంతంలో పర్యటించి పార్టీ తరపున సహాయం చేసి అండగా నిలిచారు. సిఎం జగన్ రెడ్డి ప్రభుత్వం ముంప ప్రాంతాల పరిధిని ఉమ్మడి నర్సే చేయమంటే ఎందుకు చేయదం లేదు. సుప్రీం కోర్టు ఆదేశాలు కూడా పాటించకుండా ఎందుకు అబధ్రాలు చెబుతున్నారు. గత బిర్డ్ కే సొంగనీరు ఇస్తామన్నారెక్కడ.ఎంతసేపు విషక్షాల మీద విమర్శలు చేయడం. ఈ మధ్య కొత్తగా పిట్టకథలు వల్లివేస్తున్నారని నాదెండ్ల మండిపడ్డారు. ప్రజలలో 700 కోట్లు స్కామ్ చేస్తారా, ఇదేనా ప్రభుత్వం పనితీరు అంటూ నాదెండ్ల మనోహర్ శీఘ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

రాహుల్‌కు మద్దతుగా... కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష

మొదటిపేజీ తరువాయి..

గాంధీ కుటుంబం తన ఆస్తులను త్యాగం చేసిందని గుర్తుచేశారు. దేశమంతా బీజేపీ వ్యవహార శైలిని గమనిస్తుందని తెలిపారు. రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షుడు సిద్దేశ్వర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని బీజేపీ అనేక విధాలుగా వేధిస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రజలను కలుస్తుండటాన్ని బీజేపీకి భయం పట్టుకుందన్నారు. అందుకే రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేశారని విమర్శించారు. పార్లమెంట్‌లో అధిక శాతం వేరవతిత కలిగిన ఎంపీలే ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపోతే మాజీ ఎంపి పిసిసి సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎవరిష్టం వచ్చినట్లు వారు మాట్లాడుతున్నారని హనుమంతరావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్టీలో అందరూ బలగం సినిమా తరహాలో కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. నరేంద్ర మోదీ వచ్చిన తర్వాత దేశంలో ప్రజాస్వామ్యం ఉందా.. లేదా అనిప్రస్తుతన్నారు. నల్లధనం తీసుకొచ్చి ప్రతి కుటుంబానికి రూ.15 లక్షలు ఇస్తామన్నారని, ఎన్నో చెప్పారు కానీ ఒక్కటి కూడా ఇవ్వలేదని విమర్శించారు. నిరుద్యోగ యువతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ ఇవ్వలేదన్నారు. రైతులను కూడా మోదీ మోసం చేశారని విమర్శించారు. మోదీ వచ్చాక పబ్లిక్ సెక్టార్లను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.రాహుల్ గాంధీని పార్లమెంట్ నుంచి అనర్హత వేటు వేసి, ఇల్లు ఖాళీ చేయించడం అంటే ఇంకకంటే దుర్మార్గం ఉండదన్నారు. ఐంటి సంజయ్ నిరుద్యోగ యువత కోసం పోరాటం అంటున్నారని తమరు ఇస్తామన్నా రెండు కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తానని కేసీఆర్ అన్నారని ఉద్యోగాలు ఏమయ్యాయి కేసీఆర్ అని నిలదీశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఆర్టికల్ 3 వల్లే తెలంగాణ వచ్చిందన్నారు. దీనికను సమయం అన్నమైందని తెలిపారు. రాహుల్ గాంధీకి అండగా అంతా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీకి జరిగిన అన్యాయాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతి గ్రామంలో చెప్పాలన్నారు. రాహుల్ గాంధీని పార్లమెంట్ లో మోర్ చూడలేకే బయటకు పంపారని అన్నారు. బీజేపీ ఓట్ల రాజకీయం తప్ప ఏం చేయలేదని దుయ్యబట్టారు. ఈ తేనాకి కాంగ్రెస్ పార్టీ ఒక దిక్సూచి అని పీసిసి పేర్కొన్నారు.

9 లక్షల మందికి స్వయం ఉపాధి

మొదటిపేజీ తరువాయి..

సాధించిన లబ్ధిదారులకు వరుసగా నాలుగేళ్ల పాటు క్రమం తప్పకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని ఆయన చెప్పుకొచ్చారు. ఆసరా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం పథకాల కింద కూడా నిర్ధయించిన వ్యవధి మేరకు క్రమం తప్పకుండా నిధికి సహాయం అందుకుం దని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయం లబ్ధిదారు జీవ నోపాధికి ఉపయోగ పడేలా బ్యాంకుల సహాయంతో స్వయం ఉపాధి మార్గాలను ఏర్పాటు చేసుకున్నారని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మహిళలు తయారు చేస్తున్న వస్తువులు, ఉత్పాదనలకు సంబంధించి మంచి మార్కెట్ వ్యవస్థ ఉండాలని అవసరం అయితే ఇందు కోసం బహుళజాతి కంపెనీలతో అనుసంధానం కావాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. 45 60 సంవత్సరాల వయస్సు మధ్యలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళల సాధికారతే లక్ష్యంగా చేయూత పథకం అమలు అవుతుందని తెలిపారు. ఇప్పటి వరకూ చేయూత పథకం ద్వారా 9 లక్షల మంది స్వయం ఉపాధి పొందుతున్నారని అన్నారు. హిందుస్థాన్ యూనిలీవర్, ఐటీసీ లిమిటెడ్, రిలయన్స్, అమెజాన్, జీసీకే, మహీంద్ర, కాలగండీ, ఐర్బా, నైనా, పీ అండ్ జీ వంటి అంతర్జాతీయ సంస్థలతో ఇప్పటికే ఒప్పందాలు చేసుకున్న నేపథ్యంలో ఆయా సంస్థల డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తులను అందించాలని చెప్పారు. దీని వలన చేయూత మహిళా మార్కెటింగ్, వస్త్ర, చింతపండు ప్రాసెసింగ్ యూనిట్, లేస్ పాక్టరీ, ఇ కామర్స్, ఇ మార్కెట్, బ్యాక్ యార్డు పౌల్ట్రీ, ఆసియన్ సోలార్ ధ్రువ్యత్తు ఏర్పాటు వంటి కార్యక్రమాలను సమర్థవంతంగా కొనసాగించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. మహిళా సంఘాలు తయారు చేస్తున్న వస్తువులకు మార్కెట్ ధర కంటే తక్కువకే అందించాలన్న లక్ష్యంతో స్వయం సహాయక సంఘాల మహిళలతో సూపర్ మార్కెట్‌లు ఏర్పాటు చేయాలని జగన్ అన్నారు. జిల్లాకు కనీసం రెండు సూపర్ మార్కెట్‌లు ఏర్పాటు చేయనున్నట్లు ఈ సందర్భంగా అధికారులు జగన్ కు తెలిపారు. మొత్తం 27 చేయూత మహిళా మార్కెట్లు ఏర్పాటు చేయటంతో పాటుగా, ఒక్కో సూపర్ మార్కెట్ కనీసం నెలకు రూ.30 లక్షల టర్నోవర్ లక్ష్యంగా ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలపై క్యాంపు కార్యాలయంలో సీఎం శ్రీ వైయస్.జగన్ సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, ఆర్థికశాఖ కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ సూర్యకుమారి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ పి బసంత్ కుమార్, సెర్ప్ సీఈవో ఏ ఎండి ఇంతియాజ్ ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

పెన్సిల్వేనియాలో దీపావళి సెలవు

మొదటిపేజీ తరువాయి...

భారీ సంఖ్యలో ఉన్న భారతీయులు కూడా ప్రతియేటా దీపావళిని వైభవంగా నిర్వహించుకుంటారనే విషయం తెలిసిందే. ఏకంగా దేశ అధ్యక్షుడు అధికార భవనం వైట్ హౌజ్‌లోనూ ఈ వేడుకలను నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో తాజాగా యూఎస్‌లోని పెన్సిల్వేనియా రాష్ట్ర కీలక నిర్ణయం తీసుకుంది. దీపావళి పండుగ రోజు స్టేట్ హాలీడే ప్రకటించింది. దీపావళి రోజున సెలవు ఇవ్వాలని ఎప్పటి నుంచో తాజాగా సెనేట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ మేరకు సెనేటర్ నికోర్ నూవ్ టీట్ చేశారు. దీపావళిని జరుపుకునే పెన్సిల్వేనియా ప్రజల తరపున ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇక ఈ బిల్లును ఆమోదించటంలో సెనేటర్ జార్జ్ రోజ్‌మన్‌తో కలిసి సెనేటరుగా తాను గొరవంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. కాగా, ఈ బిల్లును సెనేట్ ఆమోదించిన రోజేమన్ టీట్ చేశారు. దీంతో ఈ ఏడాది నవంబర్ 12న దీపావళి సందర్భంగా పెన్సిల్వేనియాలోనూ సెలవు రానుంది. ఇక పెన్సిల్వేనియాలో దాదాపు రెండు లక్షల మంది దక్షిణాసియా ప్రజలు నివసిస్తున్నారు. దీనితో చాలా మంది దీపావళి పండుగను ఘనంగా జరుపుకుంటారు. ఇదిలా ఉంటే ఇప్పటికే న్యూయార్క్ లో కూడా దీపావళి రోజున సెలవు ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. తాజాగా పెన్సిల్వేనియా కూడా అదే బాటలో నిర్ణయం తీసుకోవడంపై భారతీయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

లిక్కర్ కేసు విచారణకు... సిట్ ఏర్పాటు చేయండి

మొదటిపేజీ తరువాయి...

మెహతా, అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ఒక మహిళగా తనకు ఉన్న హక్కులను తనే కాలరస్ట్రోంచుటా సుప్రీం కోర్టులో కవిత పిటిషన్ రాఖాలు చేశారు. ఢిల్లీలోగంగా హోజరు కావాలంటూ తనకు పీఎంఎల్‌ఏ చట్టంలోని సెక్షన్ 50 ప్రకారం జారీచేసిన నోటీసులు సీఆర్‌పీసీ సెక్షన్ 160కి విరుద్ధంగా ఉన్నాయని, వాంగ్మూలం నమోదు చేసేప్పుడు న్యాయవాది సమక్షంలో వీడియో చిత్రికరణకు ఉత్తర్వులు జారీ చేయాలని కవిత ఆ పిటిషన్‌లో కోరారు. తన ఫోన్‌ను స్వాధీనం చేసుకొని, జారీ చేసిన ఆష్ట నోటీసులను రద్దు చేయడంతో పాటు, ఫోన్‌ను సీజ్ చేయడం చెల్లదని ఆదేశాలు ఇవ్వాలని, ఈ పిటిషన్‌ను సోమవారం వర్చువల్ విధానంలో విచారణ జరపాలని కోరారు. సీఆర్పీసీ సెక్షన్ 160ని ఉల్లంఘించి, తనని ఈడీ కార్యాలయానికి పిలిచి విచారిస్తున్నారని కవిత పేర్కొన్నారు. విచారణ సందర్భంగా ఈడీ అధికారులు మానసిక, శారీరక ఇబ్బందులకు గురి చేస్తున్నారని, గతంలో పలు ఉదాహరణలు ఉన్నాయని కవిత తెలిపారు. ఈడీ అధికారులు వ్యవహరించిన తీరు విస్మయానికి గురి చేసిందని పిటిషన్‌లో కవిత పేర్కొన్నారు. ఈడీ అధికారులు కొంత మంది నిందితుల పట్ల ప్రవర్తించిన తీరు తనని ఆందోళనకు, భయానికి గురి చేస్తోందని తెలిపారు. న్యాయాధికారుల సమక్షంలో, సీసీ టీవీ కెమెరాల నిఘాల్లోనే విచారణ చేపట్టేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

కోడెల మృతికి చంద్రబాబే కారణం

దూరంగా పెట్టడంతోనే మనస్తాపం
చంద్రబాబుపై మండిపడ్డ మంత్రి అంబటి

అమరావతి,ఏప్రిల్27(యదార్థవాది) మాజీ స్పీకర్ కోడెల శివప్రసాదరావు ఆత్మహత్యకు చంద్రబాబే కారణమని టీడీపీ అధినేత చంద్రబాబుపై మంత్రి అంబటి రాంబాబు విరుచుకుపడ్డారు. చంద్రబాబు మునలి సైకో అన్న అంబటి కోడెల ఆత్మహత్య చేసుకున్నప్పుడు చంద్రబాబు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. కోడెల శివప్రసాద్ ఆత్మహత్యకు చంద్రబాబే కారణమన్నారు. చంద్రబాబు దూరం పెట్టడంతోనే మానసిక క్షోభకు గుర్తై కోడెల ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. పిపక్షాలు ఆరోపణలు చేస్తే .. సంబంధిత వ్యక్తి స్పందించాలా ? మిగతా నేతలు మాట్లాడారా అని చంద్రబాబును ప్రశ్నించారు. చంద్రబాబు అన్నివిధాలా సహాయం చేసిన కోడెల శివప్రసాదిని అక్కున చేర్చుకోవాల్సింది పోయి .. అవమానించారని విమర్శించారు. ఓ వైపు కుటుంబసభ్యులు, మరోవైపు పార్టీ నుంచి కూడా సహకారం అందకపోవడంతోనే కోడెల బలవన్మరణానికి పాల్పడ్డారని పేర్కొన్నారు. కోడెల శివప్రసాద్ 1983లో ఎన్టీఆర్‌లో టీడీపీలో ఉన్నారని గుర్తుచేశారు. టీడీపీలో ఎన్ని రాజకీయ సంక్షోభాలు వచ్చినా .. పార్టీని అంటిపెట్టుకొని ఉన్నారే తప్ప మూరలేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలు టీడీపీలో చేరితే అనర్హత వేటు చేయకుండా స్పీకర్‌గా కాకుండా రాజకీయ నేతగా చంద్రబాబుకు పాదం చేయలేదా అని ప్రశ్నించారు. అందులో నలుగురు మంత్రులు చేసినా మిన్నకుండిపోయారని గుర్తుచేశారు. ఫ్లోర్‌లో అంగానికి సంబంధించి వర్ర రాయుయ్యతో చంద్రబాబు వ్యాఖ్యలు చేయించలేదా అని సిసిరో మంత్రి అంబటి రాంబాబు. చంద్రబాబు చేసే సిర రాజకీయాలను చూసిన కోడెల శివప్రసాద్ కుంగిపోయారన్నారు. ఇటు కూతురు, కుమారుడు చేసిన వనులు కూడా తలంపు తీసుకొచ్చాయన్నారు. అందుకోసమే ఏపీ మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నారని ఆరోపించారు. ఆ సమయంలో సత్తెనపల్లి, నర సరావుపేట నుంచి కార్యకర్తలు వచ్చారే తప్ప చంద్రబాబు ఎందుకు రాలేదని అడిగారు. వారం రోజులు అసుత్తిలో ఉన్న .. పక్కనే పార్టీ కార్యాలయానికి వచ్చిన చంద్రబాబు .. కోడెల పద్దకు రాలేదన్నారు. కొందరు దొరవ తీసుకొని వెళ్లారని వినికిడి .. సుందింపలేదన్నారు. ఈ విషయాన్ని కోడెల అల్లుడు మనోహర్‌కు చెబితే ఆయన చంద్రబాబు పద్దకెళ్లే .. బండ బూతులు తిట్టారని పేర్కొన్నారు.

క్వీన్స్ పాఠశాలలో యాన్యువల్ డే సంబరాలు

కవాడిగుడ (యదార్థవాది ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం వేసవి సెలవులు ప్రకటించడంతో అందులో భాగంగానే కళాశాల యాజమాన్యాలు యాన్యువల్ డే ప్రోగ్రాం నిర్వహించాయి. అనంతరం స్ట్రీఫ్ గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉదయ భాస్కర్ ప్రసంగిస్తూ స్ట్రీఫ్ గ్లోబల్ స్కూల్ ప్రతి సంవత్సరం పిల్లలకు ఉత్తమమైన చదువును అందించడానికి ప్రత్యేక మార్పులు తీసుకొని వస్తున్నట్లు చెప్పుకొచ్చారు. అందులో భాగంగానే కొవిడ్ అనంతరం పిల్లల చదువులపై ఎక్కువ భారం పడకుండా పాఠశాల యాజమాన్యంతో టీచర్ల సైతం భారానికి మించి ఎక్కువగా బాధ్యతలు నిర్వహిస్తూ.. నాణ్యమైన చదువును తమ పాఠశాలలో పదివే పిల్లలకు అందించాలని కృషి చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులతో పెప్పుకొచ్చారు. అందులో భాగంగానే ఈ సంవత్సరం కొత్తగా డిజిటల్ క్లాస్‌లు ఏర్పాటు చేశామన్నారు. దీనివల్ల పిల్లలకు కొత్త కొత్త పాఠ్యాంశాలు నేర్చుకొనే అవకాశం ఉంటుందని.. ఉపాధ్యాయులకు కూడా బోధించడం లో చురుకుదనంతో పాటు ఉత్సాహం పెరుగుతుందని.. ఇంకా రాబోయే రోజుల్లో పాఠశాలను దినదినాభివృద్ధి కోసం పాలువడతానన్నారు. పిల్లల తల్లిదండ్రులు తమకు సహకరిస్తూ పిల్లల నడవడికపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. అనంతరం పిల్లల పెళ్ళహేళ కొరకు పిల్లలు మరియు ఉపాధ్యాయురాల్లు ధాన్యంలతో యాన్యువల్ డే ప్రాంగణం సందడిగా చేసి ఆకాశంలో అంబరాన్ని అంటేలా నిర్వహిస్తూ కార్యక్రమాన్ని ముగిస్తు పాఠశాలకు సెలవు ప్రకటించారు.

రైతులు ఆగమవుతున్నా పట్టింపులేని సర్కార్

మొదటిపేజీ తరువాయి...

చెప్పారు. అప్ కీ బార్ కిసాన్ సర్కార్ అన్న క్యాప్షన్ పెట్టుకోవడానికి కనీసం అర్హత అయినా బీఆర్ఎస్ పార్టీకి ఉందా అని అర్వింద్ నిలదీశారు. సీఎంకు తగ్గట్టు వ్యవసాయ శాఖ మంత్రి దొరికారన్న ఆయన, ఆ మంత్రికి సీఎం కంటే పెద్ద ఫామ్ హౌస్ ఉందంట కదా అని ప్రశ్నించారు. యాదారాజు కేసీఆర్ తిరా నిరంజన్ అంటా ఎంపీ కామెంట్ చేశారు. రైతులకు మంట ఇస్తూ పరిహారం ఇస్తామని ఇంతకు ముసువు చాలా సార్లు చేశాలా రామామని, ఈ సారి కూడా రామాయి బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చెప్పారు. కానీ ఆ లేఖపై సీఎం కేసీఆర్ ఎప్పుడూ సుందింపలేదని, ఈ సారి మాత్రం సుందింపారాన్నారు. ఎకరానికి రూ.10వేలు ఇస్తామన్నారని, కానీ రామామాత్రం రూ.50 వేలు దీనుండి చేస్తున్నామని తెలిపారు. ఎందుకంటే ఇంతకు ముందు జరిగిన వంట నష్టాలకు ఎప్పుడూ పరిహారం ఇవ్వలేదని అర్వింద్ అన్నారు. తామేదో గర్జిగా రీమూల్ చేయడం లేదని, తమ ప్రభుత్వం ఇస్తుంది కాబట్టే అదుగుతున్నామని చెప్పారు. అందులో మధ్యప్రదేశ్ రూ.32వేలు, మహారాష్ట్ర రూ.9వేలు, హర్యానా రూ.9 నుంచి 10వేలు ఇస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక్కడ ప్రీమియంలు కట్టకపోవడంతో ఫసల్ బీమా యోజన అగిపోయిందని, కోర్టు మెట్టికాయలు వేసినా ప్రభుత్వం మాత్రం అలాగే ప్రవర్తిస్తోందని అర్వింద్ ఆరోపించారు.యూరియ్లో సొకర్యాలు లేవని, సమయాన్ని కొనుగోలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. అత్యధిక రైతులు ఆత్మహత్యలు చేసుకున్న రాష్ట్రం తెలంగాణ అని ఆయన చెప్పారు. కనీసం డిజాస్టర్ నిధులు ఇవ్వడం లేదని, అందులో 75శాతం కేంద్రం ఇచ్చిన పండ్లేనని తెలిపారు. 28 రాష్ట్రాల్లో సీఎం కేసీఆర్ చేతగాని, అసమర్థ, సోమరిపోతు అంటూ ఆయన కీలక వ్యాఖ్యలు. ఆయన ముఖ్యమంత్రిగా సాగడానికి అనర్హుడని అర్వింద్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

మనోహన్ యాదవ్ ని గురువారం అసెంబ్లీ గూడ ఎంఏబీసీ కీక సాయికుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ మున్నూరు కులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాయుడు నాగి ప్రసాద్ ఆర్. కె లింగం,శ్రీకాంత్ హేమేందర్ పి. సాయి తదితరులు పాల్గొన్నారు.

- అమ్రుల్లాపూర్ మెట్ ఏప్రిల్ 27(యుదార్థవాది)

బాగ్ అంబర్ పేట డివిజన్ ఐతుకమ్మ కుంటకు చెందిన సత్యలక్ష్మికి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.

- గోల్కొండ, ఏప్రిల్ 27(యుదార్థవాది)

పూడికతీతను పరిశీలించిన కార్పొరేటర్ పద్మ

బాగ్ అంబర్ పేట్, ఏప్రిల్ 27(యుదార్థవాది): బాగ్ అంబర్ పేట్ డివిజన్ పరిధిలోని నందనవనం, ఐతుకమ్మకుంట లో వరద నీటి పైప్ లైన్ లలో చేపట్టిన పూడికతీత పనులను డివిజన్ కార్పొరేటర్ పద్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాబోవు వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా వర్షపునీటి కాలువలను పూడిక తీయించడం జరుగుతుందని తెలిపారు. తొలగించిన మట్టిని వెంటనే తరలించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాగ్ అంబర్ పేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు చుక్క జగన్, నాయకులు మిరియాల శ్రీనివాస్ బాలకృష్ణ గౌడ్, గౌతమ్ గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కాలనీవాసులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన వైసిపి నేతలు

కొలిమిగుండ్ల, ఏప్రిల్ 27 (యుదార్థవాది): కొలిమిగుండ్ల మండలంలోని కమ్మవారి చెర్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు పెద్ద ఎత్తున అనుచరులతో కలిసి బనగానపల్లె పట్టణంలోని టిడిపి కార్యాలయానికి చేరుకొని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి సమక్షంలో వైసీపీ నుండి టిడిపిలో చేరారు. మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి వెంకటేశ్వరరావుకు టిడిపి కండువా కప్పి సాదరంగంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, కత్తి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

గంటలోపే.. తప్పిపోయిన పిల్లలను గుర్తించిన పోలీసులు

అమ్రుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 27(యుదార్థవాది): తప్పిపోయిన పిల్లలను గంటలోపే గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన గురువారం అమ్రుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ మన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం, స్టేషన్ పరిధిలోని బాలసింగారం గ్రామం నుండి గురువారం మధ్యాహ్నం ఇద్దరు పిల్లలు తప్పిపోయారని ఫోన్ ద్వారా పోలీసులు సమాచారం వచ్చింది . సమాచారం అందిన వెంటనే ఎస్ ఐ సునీల్ తన బృందంతో రంగంలోకి దిగి సీసీ టివి ఫుటేజీల ఆధారంగా గ్రామంలో గాలించి పిల్లలను గుర్తించారు. గంటలోపే తప్పిపోయిన పిల్లలు జె.వివేక్ సిద్ధార్థ (8), నక్షత్ర (7)లుగా గుర్తించి వారి తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులను పిల్లల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు అభినందించారు.

రాహుల్ గాంధీకి సంఘీభావంగా దేశవ్యాప్తంగా సత్యాగ్రహ దీక్ష జరపాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించిన నేపథ్యంలో 'సత్యాగ్రహం'ను నిర్వహిస్తున్నట్లు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఈ దీక్ష ఉదయం హైదరాబాద్ గాంధీ భవన్ లో ప్రారంభమై సాయంత్రం వరకు కొన సాగుతుందని అన్నారు. కాంగ్రెస్ వర్గాలు అన్ని దశల వారీగా రాష్ట్రాలు, జిల్లా కేంద్రాలలో గాంధీ విగ్రహాల ఎదుట ఈ నిరసన చేపట్టాలని పిలుపు నిచ్చారని ఢిల్లీ నుంచి గల్లీ దాకా కాంగ్రెస్ పార్టీ ఆందోళనలతో హోరెత్తుతున్నట్లు తెలిపారు. ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం వద్ద దమ్ము ధైర్యం లేదని అన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభలో ఉంటే మోదీ పప్పులు ఉడకవని, భయపడి సభ్యత్వాన్ని అర్హద్దారంలో రద్దు చేశారని విమర్శించారు. మోదీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని అన్నారు. దేశంలో మతవిచ్చు రేపుతున్న భారతీయ జనతా పార్టీ కుట్రలను అన్ని వర్గాలు తిప్పి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. మోదీ కునుంప్యూహాన్ని బద్దలయలు చేస్తామని హెచ్చరించారు. గాంధీభవన్ లో జరిగే దీక్షకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నేతృత్వం వహిస్తారని ఆయన నాయకత్వంలో పిలుపు నిచ్చిన నేపథ్యంలో నియోజకవర్గంలో నుండి అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున ముఖ్యమైన కార్యకర్తలు నాయకులతో గాంధీభవన్ వెళుతున్నట్లు వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. రాహుల్ గాంధీ సభ్యత్వ రద్దు వ్యవహారంలో నిరంతర పోరాటం కొనసాగిస్తామని అన్నారు.

మే 4న.. చింతూరులో బహిరంగ సభ

సిపిఎం మండల కార్యదర్శి సిసం సురేష్

చింతూరు, ఏప్రిల్ 27 (యుదార్థవాది): మే4 సిపిఎం సిపిఐ బహిరంగ సభను జయప్రదం చేయండని పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కార్యదర్శి సీసం సురేష్ మాట్లాడుతూ బీజెపి అధికారాన్ని చేపట్టి ప్రజల ఆస్తులతో నిర్మితమైన ప్రభుత్వ సంస్థలను అదాని అంబానీలకు కారుచౌకగా కట్టబెడుతుందని దేశమును అభివృద్ధి పదాన్ని తీసుకెళ్లనని అవినీతి సొమ్మును ప్రజలకు పంచుతాను ప్రచారం చేపట్టి ప్రజలపై ప్రభుత్వ టాక్స్ లు నిత్యవసర వస్తువుల రూపంలో ప్రజలపై మరిన్ని భారాలు వేస్తూ కార్పొరేట్లకు కాను సొంపర్లు ప్రభుత్వ సంస్థలను కట్టబెడుతున్నారని ప్రజలను పోరాటం చేసేందుకు మే 4న చింతూరులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లుగాను సిపిఎం పార్టీ జాతీయ నాయకురాలు కామ్రేడ్ బృందా కారత్, సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్ రావూరి వెంకయ్య , సిపిఎం సిపిఐ జిల్లా నాయకులు చింతూరు డివిజన్ 4మండలాలు ప్రజానీకం వేలాదిగా పాల్గొన్న అంతరాని సందర్భంగా అన్నారు మండల కేంద్రంలో జరిగే బహిరంగ సభకు పార్టీ శ్రేణులన్ని కదలాలని ఇంటికొక మనిషిగా ఊరుకొక బండి గా చింతూరు కేంద్రం ఎర్రమయం చేస్తూన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కుంజా, సీతారామయ్య, పల్లపు వెంకట్, ఎర్రంరెడ్డి, శ్రీనివాస్, పోడియం, లక్ష్మణ్, తెబెల్లె లక్ష్యయ్య, సలీమ్, తదితరులు పాల్గొన్నారు.

జి హుజూర్ అనకపోతే... వేధింపులు తప్పవా

దమ్మపేట, ఏప్రిల్ 27 (యుదార్థవాది): గత రెండు పెళ్లి క్రితం ఓ అధికారి విధులపై దమ్మపేట మండలానికి వచ్చారు.అలా అనేక విషయాలలో కొందరు పట్ల కఠినంగా వ్యవహరించటమే కాకుండా సిబ్బందిని విధులనుండి తొలగించడానికి కూడా వెనుకాడలేదు.తాను అవినీతికి పాల్పడను అవినీతికి పాల్పడేవారిని తన దరి చేరువివ్వను అనే పెక్కిక నినాదంతో చక్కటి పరిపాలన చేస్తున్న అధికారిపై అధికార పార్టీ నాయకుల కన్ను పడింది. గతంలో పనిచేసిన అధికారిలా అన్నిటికీ జీ హుజూర్ అనకపోవటంతో అధికార పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోయారు, ఇంకేముంది మామాటే లెక్క లేదంటూ మేము చెప్పినట్టు వినాలి,లేదంటే మూడో రోజుకు బదిలీ అంటూ ఇష్టారీతిన వ్యవహరించడం అంత సులభం అనుకుంటున్నావా, అనే అహంకార అధికార బలంతో ఆ అధికారిపై బదిలీ వేటు అస్త్రాన్ని మరికొన్ని రోజుల్లో అధికారపార్టీ నేతలు ప్రయోగించనున్నట్లు వస్తున్న వార్త దమ్మపేట మండల కేంద్రంలో చర్చనీయాంశమైంది. ముఖ్యంగా ప్రజలందరూ చర్చించే ఒకే విషయంపై ఆయన నిజాయితీ, నిబద్ధత ఆయనకు శాపంలా మారయా..!అక్రమ కట్టడాలకు పర్మిషన్లు ఇవ్వకపోవడమే ఆయన బదిలీకి కారణమా..! నిబంధనలు కఠినంగా పాటించడమే నేరమా..! అప్రవ్యక్తంగా ఉన్న కార్యాలయాన్ని చక్కదిద్దడం కోసం అనేక కఠినమైన చర్యలు తీసుకోవడమే తప్పా..? తానువిధులలో చేసిన కొద్ది రోజులకే తన మాట్లు పాలన చూస్తూ పాలనలో అనేక మార్పులు తీసుకొచ్చాడు, సామాన్యులకు పేదలకు అండగా ఉంటూ అక్రమ దారిలో అనుమతి పొందాలని చూసే వారికి అడ్డుగా నిలుస్తూ బదా బాబులకు సింహస్వప్నంలా మారాడు, అనతికాలంలోనే ఎలాంటి ఒత్తిడికి లొంగనంటూ తనదైన శైలిలో కఠినంగా వ్యవహరిస్తూ గ్రామంలో నీ అందరి దృష్టి తనవైపు మరల్చుకున్నాడు, ఒక నిజాయితీ గల అధికారిగా మండలంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నాడు, అంతేకాకుండా తన విధుల సక్రమంగా చేస్తూనే ఇంచార్జి పదోన్నతి పొంది ఆ బాధ్యతను సైతం ఎలాంటి అహంకార ధోరణి కి పోకుండా తన తోటి ఉద్యోగులతో విధులు సక్రమంగా నిర్వహించేలా చక్కటి ప్రణాళికతో ముందు సాగారు. అలంటి అధికారి బదిలీ వ్యవహారంపై అధికార పార్టీ నాయకుల అహంకార ధైర్యాని తప్పుదుమతిస్తారాని మండల ప్రజలు.అదే అధికారి కాని కొన్ని రోజుల్లో బదిలీ అవుతే మాత్రం స్థానిక రాజకీయ నాయకులపై ప్రజల్లో వ్యతిరేకత రావడం ప్రజల్లో వ్యతిరేకత రావడం తథ్యం గానే కనిపిస్తుంది, ఇప్పటికే ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న వారే ఈ అధికారి బదిలీలో ముఖ్య భూమిక పాత్ర పోషించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

ప్రమాదాల నివారణకు
ప్రత్యేక చర్యలు

జగ్గంపేట, ఏప్రిల్ 27 (యుదార్థవాది): కాకినాడ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సతీష్ అతేకాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జగ్గంపేటలో ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో పిఠాపురం సర్కిల్ రోడ్డు వైపు నుంచి వస్తూ వచ్చిన ఒక ఆటోను ఆపి తనిఖీ చేశారు. ఆటోలో ఎటువంటి పత్రాలు లేకపోవడంతో ఆటోను సీజ్ చేసి, ఆటో డ్రైవర్ కు రూ.1,000 జరిమానా విధించారు. అలాగే ఓవర్ లోడ్ తో వెళ్తున్న ఒక ట్రాక్టర్ ను కూడా సీజ్ చేసి, ట్రాక్టర్ యజమానికి రూ.2,000 జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్ఐ విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రమాదాలు నివారించడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టామని, ఆటోలు, ట్రాక్టర్లలో ఎక్కువ మందిని ప్రయాణించడం, ఓవర్ లోడ్ తో వెళ్లడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్ఐ తో పాటు ఏఎస్ఐ సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ సాగర్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇటువంటి వాహనాలలో ప్రయాణికులు ఎక్కరాదని, అధిక లోడుతో ప్రయాణం చేయరాదని తెలిపారు. వ్యాన్ ని స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

రాజమండ్రి జాన్ వెస్లీ ఫౌండేషన్

కుక్కునూరు, ఏప్రిల్ 27 (యుదార్థవాది): ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం అల్లు గూడెం గ్రామంలో జాన్ వెస్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజాసేవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుచున్నది. దానిలో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపు గురువారం ఆటవీ ప్రాంతమైన అల్లుగూడెం గ్రామం, కుక్కునూరు మండలంలో నిర్వహించారు. స్థానికంగా ఉన్న సుమారుగా 130 మందికి పైగా గిరిజన ప్రజలకి ఉచితముగా బీ.పీ, షుగర్, హిమోగ్లోబిన్,జనరల్ చెకప్ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.మరి ముఖ్యంగా ఈ మెడికల్ క్యాంప్ లో బీపి, షుగర్, హెడ్ టి వెయిట్ జనరల్ మెడిసిన్,చెకప్ లు చేయడం జరిగింది అంత మాత్రమే కాకుండా వచ్చిన వారందరికీ ఉచితంగా మెడిసిన్స్ ఇవ్వడం జరిగింది. జాన్ వెస్లీ ఫౌండేషన్ డా.జాన్ వెస్లీ మాట్లాడుతూ పేదలందరికీ ఉచిత వైద్యం అందించాలని నిరుపేదరికంలో ఉన్నవారికి వైద్య సహాయం చేయాలని దృఢ్ఢభంతో ప్రజల పట్లనకే ఈ మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అయినప్పటికీ ప్రజలు మేలు పొందుకోవాలని ఉద్దేశంతో ఈ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఇప్పటివరకు 108క్యాంపులు నిర్వహించామని సుమారుగా 22,500 మంది ప్రజలకు ఉచితంగా వైద్యం అందించామని అన్నారు. వైద్యం ఒక్కటే కాకుండా సామాజిక సహకారంలో భాగంగా ప్రతి ప్రజలకు ప్రోటీన్ పౌడర్స్ హెల్తివి తో బాధపడుతున్న ప్రజలకు ప్రోటీన్ ఫుడ్, నిరంతర ఆహార నదుపాయం కుట్టు మిషన్ కేంద్రాలు, ఉచిత బట్టలు పంపిణీ, ఈ విధంగా ఎన్నో కార్యక్రమములు ప్రజలకు మేలు చేయాలని ఉద్దేశంతో చేస్తున్నామని తెలియజేశారు . అంతే కాకుండా ప్రజలందరికీ అతి తక్కువ ఖర్చుతో వైద్యం అందించాలనే ఉద్దేశంతో మెడికల్ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్ లాజరస్, జాన్ వెస్లీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

కాప్రా, ఏప్రిల్ 27 (యుదార్థవాది): జర్నలిస్టుల సంక్షేమం కోసం వంద శాతం తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ఇంట్ల స్థలాలు కేటాయించేలా కృషి చేయాలని గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వ పరంగా లభించే సంక్షేమానికి ఎల్లవేళల కృషి చేస్తానని,తన బాధ్యతగా ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని, తానన సభలో సైతం ఈ సమస్య చర్చకు వచ్చేలా పాటుపడతానని భరోసా ఇచ్చారు.ఉప్పల్ నియోజకవర్గం నుంచి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం జిల్లా కలెక్టర్ తో చర్చిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీ దివ్యాజ జె ఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఎంపల్లి పద్మా రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి ప్రసాద్ రావు,స్టేట్ కౌన్సిల్ సభ్యులు యాదవుల రవి,ప్రతినిధులు లిలెత్ అశోక్, రామచంద్రమూర్తి, అంజనేయులు, దొమ్మాటి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్వి వైద్య కళాశాల హాస్టల్ డే

హాజరైన తిరుపతి మున్సిపల్ మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి, ఏప్రిల్ 27 (యుదార్థవాది) ఎస్ వి వైద్య కళాశాలలో హాస్టల్ డే వినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మేయర్ డాక్టర్ శిరీష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య విద్య చదువుతున్న రోజుల్లో హాస్టల్ గురించి వైద్య విద్యార్థులలో సంతోషంతో ఆ రోజులు మరపురాని రోజులు గుర్తుకొస్తు న్నాయని అన్నారు. వైద్య విద్యార్థుల భారతదేశంలోని నలుమూలల నుంచి ఇక్కడికి వచ్చి మెరుగైన వైద్య విద్య నేర్చుకొని సంఘంలో గొప్ప డాక్టర్లుగా మెలగడం ఈ కళాశాలకు మంచి పేరు తీసుకురావడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు. ఈ కళాశాలకు నన్ను ముఖ్య అతిథిగా పిలిచి నా చదువుకున్న రోజులు గుర్తు చేసినందుకు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ వైద్య కళాశాల నా పుట్టినిల్లు కనుక దీనికి నేనెం తయిన రుణపడి ఉంటాను అని సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అదనపు వైద్య విద్య సంచాలకులు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వసుంధర దేవి, అకామిక్ డాక్టర్ మాధవి లత, డాక్టర్ రాధా, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ రామ్మోహన్, వైద్య విద్యార్థులు పి.ఆర్.ఓ.వీర కిరణ్ పాల్గొన్నారు.

ఏపిఎమ్ఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా కోల

తిరుపతి ఏప్రిల్ 27 (యుదార్థవాది) ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెదరేషన్ తిరుపతి జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా కోల లక్ష్మీపతి, ఉపాధ్యక్షులుగా జి.అశోక్, ఓ.వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా టి మురళి రెడ్డి, సహాయ కార్యదర్శులు గా ఎన్.బాలసుబ్రమణ్యం, కె.హనుమంత్ రెడ్డి, కోశాధికారిగా పి.యాసిన్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కే.ప్రతాప్, జి.జగ్గారాజు, కే.లోకనాథం, ఎం.బాబు, ఎమ్.ప్రవీణ్ కుమార్, జి.సూర్యనారాయణ, వి.సుధీర్ కుమార్, పాకాల కృష్ణమూర్తి, ఎం.హరి, డీ. ప్రసాద్, వి.మని రాజా లు ఎన్నికైనట్లు ప్రకటించారు.

ఘనంగా అంగన్వాడి వార్షికోత్సవం

మహబూబాబాద్, ఏప్రిల్ 27 (యుదార్థవాది): మరిపెడ మండలం ఎల్లంపేట సెక్టార్ పరిధిలోని కిచిలి తండ, వెంకటీయ తండా, బుడియ తాండ, లో అంగన్వాడి సెంటర్స్ అన్యువల్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శ్రీలత మాట్లాడుతూ ఈ సంవత్సరం మొత్తం జరిగిన ప్రీస్కూల్ సిలబస్ లోని పాటలు కథలు సంభాషణలు మంచి అలవాట్లు ఇటువంటి సిలబస్ లోని ప్రతి అక్టివిటీ పిల్లల మేధో వికాస శారీరక మానసిక సామాజిక అభివృద్ధిలో జరుగుతాయని ఐదు సంవత్సరములలోపు పిల్లల అభివృద్ధి దశలు 80 శాతం వృద్ధి చెందుతాయని తెలిపారు.అంగన్వాడి సెంటర్లు పిల్లల మెరుగైన అభివృద్ధికి ఫునాదిగా అనేక రకాల సేవలు అందిస్తున్నామని ప్రాథమిక విద్యకు పంపడానికి ముందుగా పూర్వక ప్రాథమిక విద్యను అందించి పిల్లలను ప్రాథమిక స్కూలుకు తయారు చేసామని తెలియజేయడం కోసం ఇటువంటి అనేక రకాలైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చేర్నొన్నారు. ఈ కార్యక్రమంలో వైజ్ తండ సర్పంచ్ జాటోత్ భీమ, వెంకటీయ తండ సర్పంచ్ సూర్య నాయక్, వార్డ్ మెంబర్ రమేష్, అంగన్వాడి టీచర్లు,ఆమబ్రిన్ , ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

క్షేపం రోజుకి చాలా క్రిందికి ఉన్న భవనం చిన్న వర్షం వచ్చిన వీటితో నిండి పోతుంది వచ్చిన వర్షాకాలం పరిస్థితి ఎలా ఉంటుందో అని పిల్లల తల్లిదండ్రులు అందోళన చెందుతున్నారు పంది కొక్కులు భవనం చుట్టు పెద్ద పెద్ద గొయ్యాలు తీశాయి వాటిలో పాములు తిరుగుతూ ఉన్నాయి బాత్ రూమ్స్ టాయిలెట్స్ కూడా సరిగా లేవు మంచి నీటి నల్లా విరిగి చాలా రోజులవుతున్నా పట్టించుకునే నాధుడు లేడు చుట్టూ పిచ్చి మొక్కలు పెరగడంతో దోమలు పురుగులు వస్తున్నాయని ఆయమ్మ చెబుతున్నారు. చిన్న పిల్లలు గర్భిణులు బాలింతలు తిరిగే అంగన్వాడీ కేంద్రం ఇంత దీనస్థితిలో ఉన్న మేయర్ కానీ కార్పొరేటర్ కానీ పాలక వర్గం కానీ అధికారులు కానీ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీలు ఈ విషయంపై మాట్లాడక పోవడం పట్ల వారికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఎంటో తెలుస్తోందని కాలనీ వాసులు అందోళన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా వచ్చే వర్ష కాలం లోపు నూతన భవనం నిర్మించి మనకులు కల్పించాలి విజ్ఞప్తి చేశారు.

అనాథ పిల్లలను ఆదుకుంటాం ట్రస్ట్ చైర్మన్ విగ్రం శ్రీనివాస్ గౌడ్

కంట్రి, ఏప్రిల్ 27 (యుదార్థవాది) అనాథ పిల్లలను అన్ని విధాలుగా ఆదుకుంటామని వీఎల్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా అనాథలను,పేద కుటుంబాలను ఆదుకుంటున్నామని ట్రస్ట్ చైర్మన్ విగ్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మాజీ కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రం రావు గౌడ్ ట్రస్ట్ అధ్వర్యంలో నాగార్(కే)గ్రామంలో విద్యుత్ షాక్‌తో ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబానికి నిత్యావసర సరకులతో పాటు రూ.10వేలఆర్థికసహాయంఅందించడంజరిగిందనిఅయన అన్నారు. స్వచ్ఛందగా మందలంలోపేద విద్యార్థుల కోసం ట్యూషన్ లు ఏర్పాటు చేయడం జరిగిందని సంస్థ చైర్మన్ విగ్రం శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఎవరైనా అనాధలుంటే సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

ఈద్గా ప్రహరీని.. సెట్ బ్యాక్ చేయాలని వినతి

రామడుగు, ఏప్రిల్ 27 (యుదార్థవాది): రామడుగు మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఈద్గా ప్రహరీ గోడను సెట్ బ్యాక్ చేసి నిర్మించాలని గ్రామస్తులు గురువారం పంచాయితీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. గడి కోట ముందు ప్రధాన రహదారిని ఆనుకుని నిర్మిస్తున్న ప్రహరీ గోడను సెట్ బ్యాక్ చేసి నిర్మించాలని, అప్పటివరకు నిర్మాణం ఆపాలని వినతి పత్రంలో కోరారు.

విద్యతోనే ఉన్నత స్థానం జిల్లా కలెక్టర్ శశాంక

మహాబూబాబాద్, ఏప్రిల్ 27 (యుదార్థవాది): విద్య ఉన్నవోటనే ప్రగతి ఉంటుందని ఉన్నత స్థానాన్ని పొంద గలుగుతామని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో కేంద్రవిద్యాలయం11వవార్షికోత్సవం ఘనంగానిర్వహించారు. ముందుగా అతిథులను కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు నిర్వహిస్తూ స్వాగతించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శశాంకతో పాటు ఏటూరు నాగారం ఐటిడిఏ పిఓ అంకిత్ పాల్గొని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శోభన్ బాబు అధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతోనే దేశ ప్రగతిముడిపడిందవిద్యార్థులందరూ ఉత్తమ విద్యను అభ్యసించి ఉన్నత స్థానానికి చేరుకోవాలని అన్నారు. ఈ విద్యాలయానికి చైర్మన్ గా ఉన్నందుకు గర్వంగా ఉందన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్య జీవిత విలువలతో కూడిన విద్య, వ్యక్తిత్వ విలువలతో కూడిన విద్య కేంద్రవిద్యాలయంఅందిస్తూవిద్యార్థులనుఉత్తమంగానిలువుప తుందన్నారు. అనంతరం వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు కలెక్టర్ బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ వేడుకలకు జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు విద్యార్థుల తల్లిదండ్రులతో పాల్గొని విజయవంతం చేశారు.

ర్ణాటక ప్రచారానికి నెహ్రూ నాయక్

కొండపల్లి రఘురాం రెడ్డి అభినందనలు

దోర్నకల్, ఏప్రిల్ 27(యుదార్థవాది) పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కర్ణాటకలోని రాయచ్యూర్ ఎస్టి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి దోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలోత్ నెహ్రూ నాయక్ వెళ్ళున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో కృతజ్ఞతలు తెలిపిన జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండపల్లి రఘురాం రెడ్డి, గురువారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ఎస్టికల ప్రచారం కోసం ఏఐసిసి నాయకులు పిసిసి అధ్యక్షుడు నెహ్రూ నాయక్ ను కాంగ్రెస్ పార్టీ కర్ణాటక ఎన్నికల ప్రచారానికి ఆహ్వనించటం కేంద్ర రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నెహ్రూ నాయక్ ను బాధ్యతగా ప్రచారానికి పిలవటం చాలా గొరవ కారణమని అన్నారు. 2018 శాసనసభ ఎన్నికల తర్వాత దోర్నకల్ నియోజకవర్గంలో జరిగిన జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ మున్సిపాలిటీ సింగిల్ విండో ఎన్నికలలో సొంత భద్రులతో పార్టీని గెలుపు కోసం కృషి చేసిన నెహ్రూ నాయక్ కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుంటే ధర్నాలు రాస్తారోకులు చేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారని నెహ్రూ నాయక్ ను పార్టీ గుర్తించి కర్ణాటక ఎన్నికల ప్రచారానికి పిలిపించుకోవడం సంతోషకరమని మహబూబాబాద్ జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండపల్లి రఘురాం రెడ్డి అన్నారు.

శ్రీకాకుళం, ఏప్రిల్ 27 (యుదార్థవాది): రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి దివాలా పట్టించిన జగన్ రాష్ట్ర భవిష్యత్తు లేకుండా చేశారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా చైతన్యం ద్వారా 2024లో గద్దె దింపాల్సిందేనని నగవల నర్సింహులు అన్నారు. గురువారం ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో జలుమూరు, చల్లపేట గ్రామాల్లో ప్రచార బేర్ ర్యాలీ నిర్వహించారు. ఈ ప్రచార బేర్‌లో సిపిఐ జిల్లా నాయకులు నగవల నర్సింహులు మాట్లాడుతూ ఇవాళ మన దేశంలో ప్రమాదకరమైన రాజకీయాలు చూస్తున్నామని అన్నారు. అవునన్నా కాదన్నా ప్రపంచంలో భారతదేశం అతి పెద్ద దేశంగా మారిందని అన్నారు.నెలలో ఒకటో తారీకు వస్తే జీతాలు ఇవ్వడానికి దిక్కులు లేవు అన్నారు.అప్పు తెస్తే చాలు ఆ అప్పు పెన్షన్లు ఇస్తారని లేదంటే పరిస్థితి ఎలా ఉందనేది స్పష్టంగా చూస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రాష్ట్రాన్ని దివాలా పట్టించారని విమర్శించారు. ఏమయ్యా జగన్ ప్రజాస్వామ్యాన్ని ఏమైనా గౌరవిస్తున్నావా, ప్రతిపక్షాలను పట్టించుకున్నావా, ప్రజాసంఘాలను పట్టించుకున్నావా, చివరికి మీ కుటుంబ సభ్యులను కూడా గందరగోళాలు చేసావని విమర్శించారు. రాష్ట్రాన్ని దివాలా చేయించావని, ఈ రాష్ట్రాన్ని భవిష్యత్తు లేకుండా చేశావని మండిపడ్డారు. అన్నారు.జగన్మోహన్ రెడ్డి స్టిక్కర్ బ్యాగులోకి వేసుకుని ఇంటింటికి షాపులకు వెళ్తున్నారని అన్నారు. ఎందుకు స్టిక్కర్ అతికిస్తున్నారని అంటే జగనన్నే మా నమ్మకము, జగనన్నే మా భవిష్యత్తు అంటున్నారనారు. అయ్యా రాష్ట్రాన్ని దివాలా పట్టించిన ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఏ రకంగా భవిష్యత్తు,ఏరకంగా నమ్మకం నిలబెట్టుకున్నారని చెప్పమని ప్రశ్నించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాల నుంచి ఈ దేశాన్ని కాపాడుకునేందుకు అందరూ కలిసికట్టుగా పోరాడేందుకు కలిసి రావాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఒక్కటే కాదని ఇరవై ఒక్క పార్టీలు కలిసికట్టుగా కేంద్ర ప్రభుత్వాన్ని 2024లో గద్దె దింపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, సిపిఐ నమిత సభ్యులు లక్ష్మీ శ్రీనివాసరావు, నిమ్మక కృష్ణమూర్తి, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు వెలమల ఆదినారాయణ, జలుమూరు సిపిఐ మండల కార్యదర్శి నగ పాపారావు, సిపిఐ పార్టీ నాయకులు లవడ, భాస్కరరావు, లక్ష్మి, కర్ల వీరుడు, రాము, అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

పీడిత వర్గాల గొంతుక.. దళిత బహుజన ఫ్రంట్

డిజిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్

ఆత్మకూరు, ఏప్రిల్ 27 (యుదార్థవాది) సమాజంలో దళిత పీడిత ఆదివాసి అణగారిన,మైనారిటీ, మహిళ వర్గాల సమస్యలపై మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్,జ్యోతిరావ్ పూలే మార్గంలో నిరంతరం పోరాటం చేస్తూ వారి హక్కుల సాధన కోసం ఉద్యమిస్తూ ప్రత్యేకంగా గొంతుకగా దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) నిలుస్తుందని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో డిబిఎఫ్ మండల మహాసభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదిగా విచ్చేసిన చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యావత్ భారతదేశం తలెత్తిచూసే సంఘటనలైన కారంచేడు, చుండూరు నరమేధాల అనంతరం దళిత బహుజనుల పక్షాన నిలిచేందుకు 1996 లో దళిత బహుజన ఫ్రంట్ ఆవిర్భవించిందన్నారు.నాటి నుండి నేటి వరకు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఉమ్మడి వరంగల్ వ్యాప్తంగా సమాజంలో అణిచివేయబడుతున్న పీడిత వర్గాల విముక్తి కోసం పాటుపడుతూ వారి హక్కుల సాధన కోసం డిబిఎఫ్ చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ఈ సందర్భంలో మే నెల 15 వ తేదిన హనుమకొండ జిల్లా కేంద్రంలో డిబిఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లాల మహాసభలు జరుగు తున్నాయని, ఈ మహాసభలకు మండలం నుండి దిబ్బగుట్టల యువకులు, మేధావులు, అంబేద్కర్ వాదులు,ప్రజాస్వామిక వాదులు సామాజిక కుల సంఘాల నాయకులు మహాళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం డిబిఎఫ్ మండల అధ్యక్షుడు గా మాలాసి ప్రవీణ్, ప్రధాన కార్యదర్శిగా సిలువేరు శ్రీనివాస్ లతో పాటు నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాలాసి నరేష్, డిబిఎఫ్ నాయకులు స్వామి మండవల్లి నర్సయ్య, సిలువేరు రాజు, ఓంటేరు రాజేరు మాస్ రాజు,కిరణ్, ప్రభాకర్, కృష్ణ వినయ్,నరేష్,ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.

భూమి లీజు భారాన్ని.. రైతులపై మోపవద్దు

సిపిఎం నల్గొండ జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి

మునుగోడు, ఏప్రిల్ 27 (యుదార్థవాది): ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు తీసుకున్న భూమి లీజు ఖర్చులను రైతుల వద్ద బస్తాకు రూపాయి చొప్పున వసూలు చేయడం సరైనది కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి మురెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు.గురువారం మునుగోడు గ్రామపంచాయితీ పరిధిలోని రామక్క స్థూపం లో సిపిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతుల, కొనుగోలు నిర్వాహకులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రామకృష్ణాపురంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో 286 మంది రైతులు ధాన్యమును కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకురాగా 13 వేల 704 బస్తాలను కాంట వేసి 24 లారీలను ఎగుమతి చేసినట్లు సిపిఎస్ నిర్వాహకులు తెలిపారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన భూమిని లీజుకు తీసుకున్న దబ్బులను కొనుగోలు చేసే నిర్వాహకులే చెల్లించాలి డిమాండ్ చేశారు. రైతులు ధాన్యం విక్రయించుకునేందుకు కొనుగోలు కేంద్రంలోని తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయకుండా వారాల తరబడి రైతులను రాశుల వద్ద పడిగాపులు కాపించే విధంగా తాలు, తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది గురి చేయకుండా తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీకాంత మునుగోడు సర్పంచ్ సిపిఎం మండల నాయకులు మిర్యాల వెంకన్న, సిపిఎం మండల కార్యదర్శి మిర్యాల భరత్ సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్తాలు యాసరాని క్రీమ వేములు లింగస్వామి చివర్ల వీరమల్లు సాగర్ల మల్లేష్ కొంక రాజయ్య తదితరులు ఉన్నారు.

కాలానుగుణ వ్యాధులతో అప్రమత్తం

మండల వైద్య ఆరోగ్య అధికారి డా.గోపాల్

తాండూరు, ఏప్రిల్ 27 (యుదార్థవాది): ఎండలు తీవ్రతరమయ్యాయి. కావున ప్రజలు ఎండల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డా.గోపాల్ వెల్లడించారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్య ఆరోగ్య అధికారి డా.గోపాల్ అనారోగ్య సమస్యలు ఉన్నవారికి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధిక ఎండలలో తిరగడం వలన వాంతులు, విరేచనాలు, చెమటలు అధికంగా రావడం, నీరసంగా ఉండడం, కళ్ళు తిరగడం వంటి లక్షణాలు శరీరంలో సంభవిస్తాయని తెలిపారు. పైన సూచించిన లక్షణాలు కనిపించిన వెంటనే దగ్గరున్న సంస్థలందించి, దగ్గర సూచనల మేరకు ఉత్తమమైన మార్గమును సూచించారు. వడదెబ్బ నుండి రక్షించుకోవడం ఎలా అనే విషయాలను వివరించారు. వడదెబ్బకు గురికాకుండా ఉదయం సమయంలో పనులు ముగించుకోవడం, ఎండ తీవ్రత అధికం కాకముందే ఇంటికి చేరుకోవాలని సూచించారు. అత్యవసరమైతేనే బయటి ప్రయాణం చేయాలన్నారు. బయటి ప్రయాణంలో ఉన్నప్పుడు కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ పొకెట్ తో కలిపిన మంచినీరు, పండ్ల రసాలు, పండ్లు, నిమ్మకాయ రసం సేవించడం ఉత్తమమని అన్నారు. ద్రవ పదార్థాలు అధికంగా కలిగిన కాలానుగుణ వంద్ల తీసుకోవాలని తెలిపారు. మంచినీరు అధికంగా త్రాగాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలలో ప్రయాణించవలసి వస్తే, ఎండకు రక్షణగా గొడుగు, తల టోపీ వెంబడి తీసుకువెళ్లాలని, అవేవిధంగా త్రాగునీటి సీసాను పైతం వెంబడి తీసుకువెళ్లాలన్నారు. ఉండాలని వివరించారు. వడదెబ్బకు గురికాకుండా ఉండాలని వివరించారు. వడదెబ్బకు గురికాకుండా ఉదయం సమయంలో పనులు ముగించుకోవడం, ఎండ తీవ్రత అధికం కాకముందే ఇంటికి చేరుకోవాలని సూచించారు. అత్యవసరమైతేనే బయటి ప్రయాణం చేయాలన్నారు. బయటి ప్రయాణంలో ఉన్నప్పుడు కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ పొకెట్ తో కలిపిన మంచినీరు, పండ్ల రసాలు, పండ్లు, నిమ్మకాయ రసం సేవించడం ఉత్తమమని అన్నారు. ద్రవ పదార్థాలు అధికంగా కలిగిన కాలానుగుణ వంద్ల తీసుకోవాలని తెలిపారు. మంచినీరు అధికంగా త్రాగాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఎండలలో ప్రయాణించవలసి వస్తే, ఎండకు రక్షణగా గొడుగు, తల టోపీ వెంబడి తీసుకువెళ్లాలని, అవేవిధంగా త్రాగునీటి సీసాను పైతం వెంబడి తీసుకువెళ్లాలన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పుడు ఇంటి నుండి బయటకు వెళ్లకుండా ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లవలసి వస్తే, తలకు టోపీ, రుమాలు, గొడుగు, చెప్పులు ధరించాలన్నారు. ఆరోగ్య నియమావళి పాటించి, అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

లార్డ్స్ హై స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే

బాలాపూర్, ఏప్రిల్ 27 (యుదార్థవాది): మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బిల్లెరగూడ లార్డ్స్ హై స్కూల్ లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ ఏడాది నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ, పూర్తిని విద్యార్థిని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించామని చార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ట్రెజ్మర్ నిర్వాల బీరప్ప, ప్రిన్ చైర్మన్ (శ్రీవాస్ రెడ్డిలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సైకాలజిస్ట్ శేషు పాల్గొని విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగించారు. పిల్లలు దేవుళ్ళతో సమానమని, పిల్లలు దున్నపుడే తల్లి దండ్రులతో ప్రేమ అనురాగాలను పంచుకోవాలని చూస్తారని అన్నారు. కానీ పట్టణాల్లో ఉన్న బిజీబిజీ లైఫ్ తో ఆ ప్రేమను రాగాలకు దూరం చేస్తున్నామని అన్నారు. అందుకే సమయం దొరికినప్పుడల్లా తల్లిదండ్రులు పిల్లలతో ఎక్కువ సమయాన్గిగడపాలని సూచించారు. అనంతరం నర్సరీ, ఎల్ కె జీ, యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు పట్టాలనుందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సిద్దాల శ్రీలత, ప్రిన్సిపల్ సతీష్ కుమార్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నవోదయ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు

చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ మంగతాయారు

చొప్పదండి, ఏప్రిల్ 27 (యుదార్థవాది): జవహర్ నవోదయ విద్యాలయంలో 2023-24 విద్యా సంవత్సరంకు ఈ నెల 29న నిర్వహించే ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 37పరీక్షకేంద్రాలలో అస్సిఏర్పాట్లు పూర్తిచేసినట్లు చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపాల్ పి.మంగతాయారు తెలిపారు. 2023-24 సంవత్సరంకు గానుగవ తరగతి ప్రవేశ పరీక్ష కోసం 7,730 మంది అభ్యర్థులు హాజరవుతున్నట్లు తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థులు హాల్ టికెట్ లేనిచో పరీక్షకు అనుమతించ బడదని తెలిపారు. హాల్‌టికెట్‌తో పాటు ఆధార్ లేక రేషన్‌కార్డు సర్టిఫికెట్ ఏదిగా పరీక్షకేంద్రానికి తీసుకొని రావాలి, అభ్యర్థులందరూఉదయం 10:30 కు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి ఉదయం 11 గంటల తర్వాత పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబడదని తెలిపారు. పరీక్షా సమయం ఉదయం 11:30 నిమిషములు నుండి 1.30 నిమిషములు వరకు నిర్వహించబడుతుందని మొబైల్స్ ఇతర ఎలెక్ట్రానిక్స్ పరికరములను అనుమతించ బడవని, అభ్యర్థులందరూ తమ తమ హాల్ టికెట్స్ లో సూచించిన సూచనలు విధంగా పాటించవలసిని బ్లాక్‌బోర్డ్,బ్లాక్ బంల్ వ్యాసులు మాత్రమే పరీక్షలో ఉపయోగించాలని హాల్ టికెట్ డౌన్లోడ్ చేయడంలో ఎటువంటిఅబ్బందిఏదున్నానుకున్నవారంలోపల విద్యాలయ కార్యాలయమునకు వచ్చి సాయం పొందాలని సూచించారు.

వేల్పూర్ మండల్ IKP అధ్వర్యంలో నాలుగవ రోజు

కండ్లకు గంతలు కట్టుకొని నిరసన

వేల్పూర్, ఏప్రిల్ 27 (యుదార్థవాది) మండల కేంద్రంలో దాదాపు 30 మంది విపో ఏలు 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న వారికి ప్రభుత్వం తరఫునుంచి కనీస ఉద్యోగ గుర్తింపు లేకపోవడం, వేతనం జీతభత్యాలు పెంచకపోవడంతో నిరసన లికార్యక్రమం ప్రభుత్వానికి తెలియజేస్తున్నామని అన్నారు. వేల్పూర్ మండల ఐకెసి, విపో ఏ, అధ్యక్షురాలు కే.లతఅధ్వర్యంలోతెలోజు నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నిరసన కార్యక్రమంలో పి మాజీక్ రావు, ఏస్ కవిత, బి అన్నపూర్ణ విపోఏలుపాల్గొనిమాట్లాడుతూమేము విపోఏలుగా గత 20 సంవత్సరాల నుండి ఏళిలు నిర్వహిస్తున్నాం. మా జీవితానికి ఎటువంటి భరోసా లేదని మా జీతం నెలకి 3900 అయినా మాకు ఈ జీత బాత్యాలు సరిపోవడం లేదన్నారు మాకు కనీసం నెలకు 18 వేల రూపాయల జీతం ఇవ్వాలనిడిమాండ్చేస్తున్నామన్నారు మాకు ప్రభుత్వంతరఫునుంచిఏగరిర్తింపులేదనిమమ్మల్నిప్రభుత్వం తరఫునుంచి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నాం. అన్నారు మాకు బడి కార్యులఇవ్వాలనిప్రభుత్వాన్నిక్రోరుతున్నారు.ఈ నిరసన కార్యక్రమంలో విపో ఏలు అధ్యక్షులు కే లత, కార్యదర్శి ఎస్ కవిత, కోశాధికారి, డి కావ్య, సహకార్యదర్శిఏ.మాజీకోర్,ఉపాధ్యక్షులు పి.మురళీమోహన్. ఎస్ కవిత, బి.అన్నపూర్ణ మిగతా విపోఏలు పాల్గొన్నారు.

చంద్రగిరి ఏప్రిల్ 27 (యదార్థవాది) తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తిరుపతి రూరల్ మండలం సి.మల్లవరం పంచాయితీలో చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు పులివర్తి నాని చేపట్టిన మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని 15వ రోజు కార్యక్రమం గురువారం సి.మల్లవరం పంచాయితీ పద్మావతి నగర్ లో కొనసాగుతుంది.టీడీపీ నాయకులు,కార్యకర్తలు,మహిళలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నానికి బ్రహ్మరథం పడుతున్నారు.పులివర్తి నాని సమస్యలు సేకరిస్తూ వారికి భరోసా కల్పిస్తూ ముందుకు సాగుతున్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కార్యకర్తలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

అరుణాచలం గిరి ప్రదర్శనకు ఆర్టీసీ బస్సులు

విజయనగరం ఏప్రిల్ 27 (యదార్థవాది) విజయనగరం అరుణాచల గిరి ప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకి ఏపీఎస్ ఆర్టీసీ శుభవార్త చెప్పింది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విజయనగరం నుంచి అరుణాచలం గిరి ప్రదర్శన యాత్రకు స్పెషల్ సర్వీస్ ఐస్ ఏర్పాటు చేసినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసరావు బుధవారం ఆర్టీసీ ప్రకటన విడుదల చేశారు . డిపిడిఓ మాట్లాడుతూ అరుణాచలం గొప్ప పుణ్యక్షేత్రం పవిత్ర భారత దేశంలో వెలిసిన పంచభూతలింగాలలో ఒకటైన అగ్నిలింగం ఇక్కడ అతివిశిష్టమైనది ఇక్కడ అరుణాచలం కొండ సాక్షాత్తు పరమ శివుడి కైలాస పర్వతంగా ప్రతీతి . ఈ అరుణాచలం కొండకుపౌర్ణమి నాడు ప్రదక్షిణ చేస్తేసాక్షాత్తు పరమ శివుడికి ప్రదక్షిణ చేసినట్లు అవుతుందని ప్రతీతి ఇక్కడే రమణ మహర్షి ఆశ్రమం కలదు, వచ్చే నెల మూడవ తేదీ నుంచి బస్సు సర్వీసులు ప్రారంభమవుతాయన్నారు.

మమతల పందిరి వారి అమృత వాహిని సేవలు

హనుమాన్ జంక్షన్ ఏప్రిల్ 27 (యదార్థవాది) బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ గ్రామంలోని మమతల పందిరి ఫేస్సుక్ గ్రూప్ నిర్వహించు అమృత వాహిని ద్వారా చేసే సేవలను డా. యనమదల రమేష్ అభినందించారు. హనుమాన్ జంక్షన్ వాస్తవ్యులు పర్వతనేని కృష్ణ కిషోర్ ప్రమీల రాణి దంపతుల ఆర్థిక సహాయంతో గురువారం హనుమాన్ జంక్షన్ బస్టాండ్ వద్ద నిరాశ్రయులైన అనాథలకు, యాచకులకు, వికలాంగులకు వృద్ధులకు అమృత వాహిని ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. యనమదల రమేష్, మమతల పందిరి ఫేస్సుక్ గ్రూపు అడ్మిన్ లంక రమేష్, వర్ధీల్లి లక్ష్మి , కంటిపూడి పుల్లయ్య చౌదరి, మజ్జి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మహర్షికి పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజర్షి భగీరథుడు సాధారణ వ్యక్తి కాదని కుల మతాలకు అతీతంగా సమస్త జీవరాశి మానవాళి కోసం ఒంటి కాలుపై అత్యంత కటోర తపస్సుతో దివి నుండి భువికి గంగను తెచ్చిన అపర భగీరథుడు భగీరథ మహర్షి అని కార్పొరేటర్ కొనియాడారు. రామంతపూర్ నగర సంఘం వారి ఆలాధ్య దైవమైన శ్రీ భగీరథ మహర్షి విగ్రహం మినీ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయిస్తామని కార్పొరేటర్ బండారు శ్రీవాణి చెప్పారు. అలాగే ఎల్లప్పుడూ సగరులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాళ్ల బాలకృష్ణ గౌడ్, సంకూరి కుమారస్వామి నారాయణ దాసు, వెంపటి శ్రీనివాస్ ఇల్లటం నరసింహారెడ్డి పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి దయాకర్ రెడ్డి, చర్లపల్లి రాములు,సగర సంగం ప్రధాన కార్యదర్శి నీరడి రమేష్, కోశాధికారి కొమ్ముల మన్యం, కోడిపాక సౌజన్, ఆవుల రామస్వామి యాదగిరి, పాపారావు, కృష్ణ, అతినారపు నిరంజన్, సంగిశెట్టి రాములు, అతి

నారపు రాములు, అతినారపు కేశవ్, అతినారపు మల్లేష్ దత్తు, బొందయ్య గవిని, కురుమయ్య గవిని, మల్లయ్య, మోల సాయి, సైదులు గద్దె ఈశ్వరయ్య, గాడె సత్తయ్య, వేముల కురుమూర్తి, అతినారపు సత్యనారాయణ అతినారపు కురుమయ్య, కొమ్ముల రామస్వామి కొమ్ముల చంద్రు కొమ్ముల తిరుపతయ్య, అతినారపు శేఖర్ నీరడి చంద్రశేఖర్ సంగిశెట్టి లక్ష్మయ్య, మారంశెట్టి నరసింహ చీర్ల తిరుపతయ్య చందు, సగర అభిమానులు బంధువులందరూ పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

కరీంనగర్ రూరల్ ఏప్రిల్ 27 (యదార్థవాది) రెండు రోజులుగా అకాల వర్షపాతనికి తడుచు గాలులకు నష్ట పోయిన మామిడి తోటల రైతులను,నష్ట పోయిన పంట పొలాల రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతుల పట్ల కెసిఆర్ ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని కాంగ్రెస్ నేత మేనేని రోహిత్ రావు డిమాండ్ చేసారు.ఈ నేపథ్యంలో నియోజకవర్గం లోని రూరల్ మండల కేంద్ర దుర్శేడ్

రైతులకు నష్ట పరిహారాన్ని వెంటనే చెల్లించాలి

గ్రామం గోపాల్ పూర్ క్రాస్ రోడ్ వద్ద నియోజకవర్గ నాయకులు మేనేని రోహిత్ రావు ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు.ఈ సందర్భంగా మేనేని రోహిత్ రావు మాట్లాడుతూ వడగళ్ళ వర్షపాతనికి నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల చొప్పున నష్టం పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేసారు.అదే విధంగా ఐకేపి సెంటర్లలో పూర్తి స్థాయిలో కొనుగోళ్లు ప్రారంభించి తడిసిన ధాన్యన్ని కూడా ఖరీదు చేయాలి. వెంటనే నష్ట పోయిన రైతులకు లక్ష వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేసారు.పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ సొంత జిల్లాలోని అధిక నష్టం జరగగా మంత్రి మాత్రం ఏమీ పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం చాలా హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. రాస్తా రోకోలో రోహిత్ రావుతో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కామిరెడ్డి రామిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి కొత్తపల్లి మండల నాయకులు పంజాల స్వామి గౌడ్,బుర్ర హరీష్ గౌడ్ సాయిని శ్రీనివాస్ జగ్గాని కనకయ్య, అనుముల తిరుపతి,కామాద్రి సంజీవ్ కుమార్,అంజయ్య,కాశిపాక రాకేష్, దీకొండ శంకరయ్య,గజ్వేల్ శంకర్, బుర్ర నారాయణ గౌడ్,గిరి ప్రసాద్, నాత మల్లేశం, వివిధ గ్రామశాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

30న విశాఖలో యోగా ఉత్సవం

విశాఖపట్నం ఏప్రిల్ 27 (యదార్థవాది) ఈనెల 30 వ తేదీన బీచ్ రోడ్డులో యోగా ఉత్సవం నిర్వహిస్తామని యోగా చైతన్య సంస్థ ప్రతినిధి ప్రసాద్ తెలిపారు. ఆశీల మెట్ట శ్రీనగర్ లో గల ఎన్ఆర్ఐ కళాశాలలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏటా జూన్ 21 న కేంద్రం ప్రపంచ యోగా దినోత్సవం నిర్వహిస్తామని గుర్తు చేశారు. అందులో బాగం గా విశాఖ నగరం లో 52 వ రోజు పురస్కరించుకొని యోగ ఉత్సవం నిర్వహిస్తున్నామన్నారు, ప్రజలు శారీరకంగానూ, మానసికంగానూ ప్రశాంతంగా జీవనం గడపడానికి ఈ కార్యక్రమం తలపెట్టాము అన్నారు. ఉదయం గంటలకు యోగా ప్రదర్శన జరుగుతుందని, సాగరికలో సెమినార్ వుంటుంది అన్నారు. సంస్థ ఉపాధ్యక్షుడు రవీంద్ర నాథ్ మాట్లాడుతూ విశాఖలో గత 30 ఏళ్లుగా యోగా కార్యక్రమాలు జరుగు తున్నాయి అని గుర్తు చేశారు. డాక్టర్ శ్రీ కృష్ణ మాట్లాడుతూ కోవిడ్ తరువాత ప్రపంచ ప్రజలు యోగా సాధన చేస్తున్నారు అని తెలిపారు. యోగా ద్వారా రోగ నిరోధక శక్తి పెరుగుతుంది అన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో ఏటా ప్రపంచ యోగా దినోత్సవం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మంది ప్రజలు పాల్గొంటారని తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో 11 ప్రాంతాల్లో ఉచిత యోగా తరగతులు జరుగుతున్నాయి అన్నారు. మీడియా సమావేశంలో సంస్థ కార్యదర్శి నాగిరెడ్డి, ప్రతినిధులు రవి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు పోలీసుల కౌన్సిలింగ్

వేసవి కాలం పిల్లలను జాగ్రత్తగా చూసుకోండి

గన్నవరం ఏప్రిల్ 27 (యదార్థవాది) గన్నవరం మండలం దావాజిగూడెం గ్రామంలోని ఏలూరు కాలువ వద్ద గ్రామానికి చెందిన సుమారు పదిమంది పిల్లలు, పూర్తి స్థాయిలో ప్రవహిస్తున్న ఏలూరు కాలువలో పిల్లలు దూకటం, ఆటలు ఆడుతుండగా ఆ సమయం పెట్రోలింగ్ నిర్వహిస్తూ అటువైపు వెళుతున్న గన్నవరం సిఐ పి. కనకారావు గమనించి, వెంటనే అక్కడ ఆగి నీటి వల్ల పొంచి ఉన్న ప్రమాదం గురించి పిల్లలకు వివరించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులను స్టేషన్ కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది. కాలువ ఉద్భతంగా ప్రవహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు జారిపడితే కొట్టుకు పోయే ప్రమాదం ఉందని, ఆ తరువాత తల్లిదండ్రులు బాధపడటం తప్ప చేయగలిగినది ఏమీ ఉండదని తెలిపారు. వేసవి కాలం కావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులకు వివరించడం జరిగింది. ప్రవాహం అధికంగా ఉన్న నీటి కాలువల వల్ల పొంచి ఉన్న ప్రమాదాల గూర్చి వివరించిన తీరుకు వెంటనే పిల్లల తల్లిదండ్రులు సంతోషించి సిఐ పి కనకారావుకి కృతజ్ఞతలు తెలిపి పిల్లల పట్ల అప్రమత్తంగా ఉంటామని తెలిపారు.

దంతివాడ మృతులకు ముఖ్యమంత్రి నివాళి

ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి భూపేష్ బాఘేల్

దంతే వాడ ఏప్రిల్ 27 (యదార్థవాది) ఛత్తీస్‌ఘడ్‌లోని దంతెవాడలో బుధవారం నక్సల్స్ దాడిలో మరణించిన 10 మంది సిబ్బందికి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బాఘేల్, రాష్ట్ర హోం మంత్రి తామ్రధ్వాజ్ సాహు గురువారం నివాళులర్పించారు. దాడి తర్వాత దంతేవాడలో పరిస్థితిని సమీక్షించేందుకు బఘెల్ రాయ్‌పూర్‌లో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. సాహు కూడా హాజరైన ఈ సమావేశంలో తాజా దాడికి సంబంధించిన పలు అంశాలపై సీఎం సమీక్షించారని ప్రజా సంబంధాల శాఖ అధికారి తెలిపారు. చీఫ్ సెక్రటరీ అమితాబ్ జైన్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అశోక్ జునేజా, సీఎం కార్యదర్శి అంకిత్ ఆనంద్, ఇన్‌స్పెక్టర్ జనరల్ (ఇంటెలిజెన్స్) అజయ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.దంతెవాడలో ఏం జరిగింది. ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లాలో బుధవారం భద్రతా సిబ్బంది ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లో భాగమైన వాహనాన్ని నక్సల్స్ పేల్చివేయడంతో పది మంది పోలీసు సిబ్బంది ఒక పౌర డ్రైవర్ మరణించారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో భద్రతా బలగాలపై మావోయిస్టులు జరిపిన అతిపెద్ద దాడి ఇదే. 40 కిలోల పేలుడు పదార్థాలతో కూడిన ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైస్ (ఐఇడి)ని ఉపయోగించి పేలుడు జరిపారు. మధ్యాహ్నం 1 గంటల నుండి 1:30 గంటల మధ్య ఈ ఘటన జరిగింది. డీఆర్‌జీ సిబ్బందిని ఎక్కువగా స్థానిక గిరిజన జనాభా నుండి నియమించారు. మావోయిస్టులను ఎదుర్కోవడానికి శిక్షణ పొందుతారు. కొన్నిసార్లు లొంగిపోయిన మావోయిస్టులను కూడా డిఆర్‌జిలోకి తీసుకుంటారు. పేలుడు జరిగిన ప్రాంతం రాష్ట్ర రాజధాని రాయ్‌పూర్‌కు 450 కిలోమీటర్ల దూరంలో ఉంది. పది మంది డిఆర్‌జి జవాన్లు ప్రయాణిస్తున్న మల్టీ యుటిలిటీ వెహికల్ (ఎంయువి) అరన్‌పూర్, సమేలి గ్రామాల మధ్య పేల్చివేయబడిందని ఐజిపి తెలిపారు. మొత్తం పది మంది జవాన్లు వాహనంలోని పౌర డ్రైవర్ అక్కడికక్కడే మరణించారని ఆయన తెలిపారు. ఎంయువి వాహనాన్ని భద్రతా సిబ్బంది అద్దెకు తీసుకున్నారని మరో అధికారి తెలిపారు. ఘటనా స్థలానికి బందోబస్తు ఏర్పాటు చేసి మృతుల మృతదేహాలను దంతెవాడకు తరలించినట్లు ఐజీపీ తెలిపారు. భద్రతా సిబ్బంది ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

ధర్మారం ఏప్రిల్ 27 (యదార్థవాది) పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామంలోని సెర్స్ ఆధ్వర్యంలో నిర్వహించు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘాల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ముత్యాల బలరాం రెడ్డి ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యాన్ని చివరి గింజ వరకు కొంటుందని రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మార్కెట్ కమిటీ చైర్మన్ కమిటీ కొమటిరెడ్డి బుచ్చిరెడ్డి,రచ్చపల్లి గ్రామ సర్పంచ్ మోర సుధాకర్ ఎంపిటిసి బెల్లాల రోజా రాణి లక్ష్మణ్ ప్రసాద్,బిఆర్ఎస్ కమిటీ కన్వీనర్ మూల మల్లేశం గౌడ్,ఏపియం తులసి మాత,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ల రాజయ్య సీనియర్ నాయకులు చింతల తిరుపతి గుండ రవి బిఆర్ఎస్ యువజన నాయకులు మెరుగు సాగర్ బైరి సురేష్ మోర గణపతి,వార్డు సభ్యులు సీనియర్ నాయకులు,కార్యకర్తలు రైతులు, హమాలీలు, మహిళ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ మాల స్వాములకు అన్నదానం

తాంబూలాలు అందజేసిన ఈవో భాగ్యలక్ష్మి

హబ్సిగూడ ఏప్రిల్ 27 (యదార్థవాది) హబ్సిగూడ ఎన్టీఆర్ఐ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఈవో భాగ్యలక్ష్మి ఆంజనేయ మాల ధారణ ఆంజనేయ స్వాములకు మహా అన్నదానం నిర్వహించి వారికి తాంబూలాలు అందజేశారు. గురువారం అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో భాగ్యలక్ష్మి కుటుంబం హనుమాన్ హోమం నిర్వహించి, హనుమాన్ స్వాములందరికీ మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించి హనుమాన్ కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రవి శర్మ మిగతా ఆలయాల అర్చకులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు. దాదాపు 200 మంది హనుమాన్ స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరికీ తాంబూలాన్ని ఈవో భాగ్యలక్ష్మి అందజేశారు.

ఐదు లక్షల ఎల్ఓసి అందజేత

మల్కాజ్గిరి ఏప్రిల్ 27(యదార్థవాది)మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు వినాయక నగర్ డివిజన్ కు చెందిన శ్రీనివాస్ కుమారుడు పరమేష్ కు రెండు కిడ్నీలు చెడిపోవడం జరిగింది. శ్రీనివాస్ కుమారుడు పరమేష్ కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ చేయడం కోసం తగిన ఆర్థిక సహాయం చేయాలని స్థానిక నాయకుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్ళిన వెంటనే స్పందించి నిమ్స్ లో వైద్య ఖర్చుల నిమిత్తం ఐదు లక్షల రూపాయలు ఎల్లోసి వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బద్దం పరుశ రామ్ రెడ్డి, మల్కాజ్గిరి సర్కిల్ అధ్యక్షుడు పిట్ల శ్రీనివాస్, మల్కాజ్గిరి అధికార ప్రతినిధి జి ఎన్ వి సతీష్ కుమార్, మల్కాజ్గిరి మీడియా కన్వీనర్ గూండా నిరంజన్ ,సూరి,ఫరీద్, పేపర్ శ్రీను, కన్నా ,పాషా, సాయి, పార్థసారథి ,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆనంద్ బాగ్ లో కార్పొరేటర్ పర్యటన

మల్కాజ్గిరి ఏప్రిల్ 27 (యదార్థవాది) మల్కాజిగిరినియోజకవర్గ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగా డివిజన్ పరిధిలో ఇటీవల కురిసిన వర్షానికి జలమయమైన పలు కాలనీలను ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా షిరిడి నగర్ లో ఆయన పర్యటించి , పాడైన మాన్ హోల్ ని తీసి, కొత్త మ్యాన్ హోల్ ఏర్పాటు చేయాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ లొక్క, ఏ ఈ శ్రీకాంత్ , వర్క్ ఇన్స్పెక్టర్ రజనీకాంత్, జలమండలి మేనేజర్ నాయుడు ,బాబు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యత కుటుంబానికి 5000 రూపాయల చేయూతనిచ్చిన ముత్యాల సునీల్ కుమార్

కమ్మర్ పల్లి, ఏప్రిల్ 27 (యదార్థవాది): మండలం పెద్ది అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్ కుమార్ పేద కుటుంబం కావడంతో 5000 రూపాయల ఆర్థిక సహాయం పంపించారు. ఈరోజు సునీల్ యువసేన సభ్యులు ఆ ఆర్థిక సహాయాన్ని ఆమె కొడుకు క్రిపాస్ కు అందించడం జరిగింది.

తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

కోటగిరి, ఏప్రిల్ 27 (యదార్థవాది): కోటగిరి, పోతంగల్, ఉమ్మడి మండలాలలో ఇటీవల కురుస్తున్నఅకాల వర్షాలు వడగాళ్లతో నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలి అని కోటగిరి తాసిల్దార్ ఆఫీస్ ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ధాన్య నిర్వహించడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి ఏ ఏటల్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగు రోజుల నుంచి కురుస్తున్న అకాల వర్షాలు వడగాలుల వలన రైతులకు కన్నీళ్లు మిగిలాయని అన్నారు ఈదురు గాలులు వడగళ్లవర్షాలతో కోతకు వచ్చిన వరి పొలంలోనే వడ్ల నేలరాలిపోయాయని దీనివలన రైతులు బాగా నష్టపోయారని తడిసిన వడ్లను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని వడగాలులతో నష్టపోయిన మామిడి తోటలను బీమా సౌకర్యం కల్పించాలని నష్టపోయిన పంటలను అధికారులు సర్వే చేసి నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని అకాల వర్షాలతో కౌలుదారులు బాగా నష్టపోయారని కాబట్టి కౌలుదారులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలిపారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసిల్దారు గారికి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నల్ల గంగాధర్, రాజు, బుదాల రాములు, గంగాధర్, మారుతి, ఈశ్వర్, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల ఆర్థిక సాయం ప్రభుత్వం అందించాలి

ఎడపల్లి, ఏప్రిల్ 27 (యదార్థవాది): ఈమధ్య వర్షాలు భారీగా కురుస్తున్న వర్షాలతో కళ్ళల్లో ఉన్న వరి ధాన్యం కోతకొచ్చిన వరి పంట వర్షానికి రాలిపోయాయి. నష్టపోయిన రైతులకు ఒక ఎకరముకు 50,000 ఆర్థిక సాయం ప్రభుత్వం ఇవ్వాలి, తడిసిన ధాన్యాన్ని అరిగితే కూడా తీసుకోవాలి, రైతులకు గోనే సంచులు అందించాలి, రైస్ మిరల్లు దోపిడీ లేకుండా, తరువు లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలి, దళారీ దోపిడి నుంచి ఆదుకోవాలిని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ ప్రభుత్వానికి విన్నవించారు. అలాగే డిప్యూటీ ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు శ్రీవెత్తి మల్లేష్, కొండ్ర లక్ష్మణ్, హనుమాన్లు, సుదర్శన్, కాశ రవి, రెండుల్ పోశెట్టి, గంగారాం, నరేష్ పాల్గొన్నారు.

ఘనంగా బాపునగర్ లో సాయిబాబా 6వ వార్షికోత్సవము..

ఎడపల్లి, ఏప్రిల్ 27 (యదార్థవాది): ఎడపల్లి మండలములోని బాపునగర్ గ్రామంలో గల సాయిబాబా మందిరం 6 వార్షికోత్సవము వైభవంగా జరిగింది. ఈ 6 వార్షికోత్సవము సందర్భంగా బాబా గారికి ఉదయం నుండి హారతి, అర్చన కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోధన్ ఏ సి పి కేఎం కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి, అనంతరం భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భక్తులు బాబా చూపిన సన్మార్గంలో నడవాలని, సాయిబా బాను ఆరాధిస్తే, సకల సమస్యలు దూరం అవుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోగావత్ సునీత రవి, తానాకాలన్ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, ఇటిక్యాల్ లింగం, ఎల్లయ్య యాదవ్, జైకాపూర్ సొసైటీ చైర్మన్ కరుటూరి సత్యనారాయణ,మాజీ కైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు గణపతి రెడ్డి, టి.హనుమంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.

పంట నష్టాన్ని అంచనా వేసి రైతుల్ని ఆదుకోవాలి

ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన లిమాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్, ఏప్రిల్ 27 (యదార్థవాది): గత రెండు రోజుల క్రితం కురిసిన వడగళ్లవానకు నష్టపోయినట్టువంటి పంటలను పరిశీలించడానికి ఈరోజు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ధర్పల్లి మండలంలో మైసారం ,సుద్దులం, తెల్గాపూర్, దుబ్బాక గ్రామాలలో మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి గారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి భూపతిరెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి ,ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిన్న బాలరాజ్ కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ క్షేత్రాలను సందర్శించడం జరిగింది.తీవ్రంగా నష్టపోయిన రైతులను ఓదార్చుతూ వారి పంట పొలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన రాళ్ల వర్షానికి వరి నేలకొరిగి వడ్లు రాలిపోయి రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని, జీవనాధారం కొరకు భూమిని కౌలుకు తీసుకొని కష్టపడి పండించిన వరి,నువ్వులు,కొర్రమీర, మామిడి తోటలో తీవ్రంగా నష్టపోయామని రైతులు బాధపడుతున్నారని, ఒక్క గంట భూమిని కూడా వదలకుండా నష్టపోయిన రైతులు అందరి పంటలను అంచనావేసి ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారం అందించాలిన బాధ్యత జిల్లా ప్రజాప్రతినిధులైన మంత్రి, ఎమ్మెల్యేల పైన ఉందని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట నష్టపోయిన సందర్భంగా ఈ నష్టాన్ని చూడాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదని, మంత్రులు ఎమ్మెల్యేలు వీళ్ళలోకి వెళ్లి నష్టపోయిన ఏ ఒక్క రైతును కూడా వదలకుండా అందరూ చేయాలని, రైతులకు ఎన్నికల సమయంలో రుణమాఫీ అని చెప్పి ప్రభుత్వం రుణమాఫీ చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పంట బీమాను అందించిందని కానీ ఇప్పుడు పంట బీమా లేకపోవడం ప్రజా ప్రతినిధుల తప్పు అని, ప్రజా ప్రతినిధులు, కలెక్టర్ గారు రైతులను ఆదుకోవాలని, వెంటనే నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సుదర్శన్ రెడ్డి డిమాండ్ చేశారు, పంట నష్టపోయిన రైతులకు పంట రుణాలు మాఫీ చేయాలని, దీర్ఘకాలిక రుణాలను రీ షెడ్యూల్ చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని సుదర్శన్ రెడ్డి అన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా పంట నష్టాలు జరుగుతున్న పట్టించుకోని ప్రభుత్వం ఈసారైనా తీవ్రంగా నష్టపోయిన రైతులను ఆదుకుంటారని కాంగ్రెస్ పార్టీ తరఫున వ్యక్తం చేస్తుందని సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు తాహెర్ బిన్ హమ్ దాన్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు, మాజీ టీపీ సెట్ అధ్యక్షులు శేఖర్ గౌడ్, రత్నాకర్, అశోక్, రాజేందర్, మధు, శంకర్, నర్సారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షాలకు నష్టపోయిన..

రైతులకు ప్రభుత్వమే నష్ట పరిహారం చెల్లించాలి

ఆర్మూర్, ఏప్రిల్ 27 (యదార్థవాది): భారతీయ జనతా కిసాన్ మోర్చా (BJKM) ఆర్మూర్ పట్టణ శాఖ అధ్యక్షులు శేషగిరి లింగం ఆధ్వర్యంలో ఆర్మూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టం మరియు కొనుగోలు కేంద్రాల్లో తరుగు తీయుట విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిరసనగా ధర్నా నిర్వహించి ప్రభుత్వం రైతులను ఆకాలంలో ఆదుకోవాలని వినతి చేస్తూ ఆర్మూర్ తహసీల్దార్ గారికి వినతి పత్రాన్ని ఇవ్వడమైనది. ఈ సందర్భంగా ఆర్మూర్ బీజేపీ అసెంబ్లీ నాయకులు ఆలూరు బిజయభారతి రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు మూతల శ్రీనివాస్ రెడ్డి, కిసాన్ మోర్చా ఆర్మూర్ పట్టణ అధ్యక్షులు శేషగిరి లింగం మాట్లాడుతూ గత మూడు నాలుగు రోజులుగా నిజామాబాద్ జిల్లాలో కురుస్తున్న వర్షాల కారణంగా పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిన్నాయని, రైతులు కష్టపడి పండించిన పంట చేతికి అందక ముందే దెబ్బతినడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, దాదాపు అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ఉందని, ఒకవైపు కొనుగోలు కేంద్రాలు పూర్తిగా ప్రారంభించకపోవడం, మరోవైపు కాంటాలు సరిగా జరగకపోవడం వల్ల కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధాన్యం కుప్పలు దర్శనమిస్తున్నాయని. దేవుడు వరమిచ్చినా పూజారి కరుణించనట్లుగా ఆపసోపాలు పడి కాంటాలు పూర్తయి రైస్ మిల్లులకు చేరిన తర్వాత అకస్మిక ధాన్యం సరిగా లేదని తేమ, తాలు పేరిట రైతులకు ఇబ్బందులకు గురి చేస్తూ 6 నుంచి 8 కిలోల చొప్పున తరుగు తీయడం దారుణమని. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి, నువ్వులు, కూరగాయల పంటలకు క్షేత్రస్థాయిలో అధికారుల చేత నష్టాన్ని అంచనా వేయించి రైతులకు అకాల నష్టపరిహారాన్ని అందించాలి. మరియు కొనుగోలు కేంద్రాలు రైస్ మిల్లర్ల కుమ్మక్కున్నట్లే కొనసాగతున్నాయని.

కరీంనగర్ లో డ్రంకెన్ డ్రైవ్..

కరీంనగర్ కమీషనర్ ఎల్. సుబ్బారాయుడు

కరీంనగర్, ఏప్రిల్ 27 (యదార్థవాది): కరీంనగర్ పట్టణంలో మైనర్ డ్రైవింగ్‌లపై ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎల్.సుబ్బారాయుడు తెలిపారు. కరీంనగర్ కమీషనర్ కార్యాలయంలో గురువారం వాహనాలు నడిపిన మైనర్ వ్యక్తుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమములో కమీషనర్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణములో ప్రతి రోజు వెహికల్ చెకింగ్ నిర్వహిస్తున్నామని, అందులో భాగముగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టుచున్నామని తెలిపారు. వాహన యజమానులు మైనర్ వ్యక్తికి వాహనం ఇవ్వకూడదని, వాహనం ఇచ్చినచో వారు తెలిని తెలియని డ్రైవింగ్ తో వాహనం నడపటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, దానితో వారికి మరియు ఎదుటి వ్యక్తులకు ప్రమాదం జరగటం వల్ల రెండు కుటుంబాలు నష్ట పోతున్నాయని కావున మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ మైనర్‌కు వాహనం ఇచ్చి ఏదైనా ప్రమాదం జరిగిన లేదా మైనర్ డ్రైవింగ్ చేస్తూ వాహనం తో పట్టుబడిన వాహన యజమాని పై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించినారు.

అదేవిధముగా ప్రతిరోజు కరీంనగర్ లో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వ్యక్తులను కోర్టులో హాజరు పరుస్తున్నామని తెలిపారు.

తమ స్థలంలో.. అక్రమంగా భవన నిర్మాణం

కోర్టు తీర్పుకు విరుద్ధంగా నిర్మాణాలు.. పట్టించుకోని మున్సిపల్ కమిషనర్

రాజేంద్రనగర్, ఏప్రిల్ 27 (యదార్థవాది): తమ స్థలంలో అక్రమంగా భవనాన్ని నిర్మించి తమను ఇబ్బందుల గురి చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవడంతో పాటు నిర్మాణాన్ని సీజ్ చేయాలని హైదర్ షా కోట్ గ్రామానికి చెందిన ఈదమ్మ గారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.గురువారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైదర్ షాకోట్ సర్వే నంబర్ 42/3లో ఈదమ్మ గారి నరసింహారెడ్డి సోదరుల పేరు పై 13 గుంటల స్థలం కొన్నారు సోదరులకు పట్టా స్థలం ఉందని పోస్ ఫుస్తకాలను చూపిస్తూ వెల్లడించారు.ఒక వెయ్య 50 గజాల స్థలం ఈదమ్మ గారి లక్ష్మారెడ్డి అయిన తనకు వచ్చిందన్నారు.2017 వ సంవత్సరంలో తన స్థలంలో చదను చేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నించగా తాము అడ్డుకున్నట్లు తెలిపారు. 2018లో బోరు వేసేందుకు ప్రయత్నించగా తాము ఏమార్పోస్టు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇదే సంవత్సరం అక్టోబర్‌లో జిల్లా కలెక్టర్ ఆర్డీవో ఎమ్మార్వో గ్రామ కార్యదర్శికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని పైగా నిర్మాణాన్ని అడ్డుకోలేని అన్నారు.దీంతో 2019 వ సంవత్సరంలో హైకోర్టును ఆశ్రయించినట్లు వెల్లడించారు. హైకోర్టుకు కూన అశోక్ గౌడ్ అనే వ్యక్తి సోదరుడు రాందెడ్డి సంది తాను 2019లో కొనుగోలు చేసినట్లు కోర్టుకు దస్తావేజులు సమర్పించారన్నారు. ఏప్రిల్ నెలలో రిజిస్ట్రేషన్ చేసుకున్నప్పటికీ సెల్లార్‌తో పాటు జీ ప్లస్ టు నిర్మాణాన్ని పూర్తి చేశారని తాము కోర్టు దృష్టికి తీసుకువచ్చామన్నారు. దీంతో కోర్టు పూర్తిగా పరిశీలించి వెంటనే నిర్మాణ పనులను నిలిపివేయాలని అప్పటి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించిందన్నారు. అప్పటినుండి నిర్మాణాన్ని ఆపిన అనంతరం ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్మాణాలను ప్రారంభిస్తూ పనులను చేపడుతున్నారని ఆరోపించారు.ఈ నెల 24 వ తేదీన తిరిగి పనులను ప్రారంభించడంతో తాను తమ కుమారులతో కలిసి కమిషనర్ ను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.కమీషనర్ ఇందుకు స్పందించి పనులను నిలుపుదల చేసి ఈ ఇంటి నిర్మాణానికి స్టిక్కర్లు అందించారన్నారు.స్టిక్కర్ లనుసైతంతొలగించిఅతిగిపనులను ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ఈ విషయంలో కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి నిర్మాణాన్ని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

రహదారి భద్రతపై అవగాహన.. డిఎస్పీ ఆనంద్ రెడ్డి

పెద్దేవు, ఏప్రిల్ 27 (యదార్థవాది): రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ ఆనంద్ రెడ్డి తెలిపారు.గురువారం మండలంలోని రంగాపురం గ్రామంలో ఎస్ఐ జగదీశ్వర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు నిబంధనలు పాటించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నీటు బెల్టు, హెల్మెట్ ధరించడం ప్రతిఒక్కరు విధి కావాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు.మద్యం తాగి వాహనం నడపడం,మైనర్లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. 18 ఏళ్లు దాటిన వారంతా చట్టపరంగా మోటార్ మెకానికల్ లైసెన్సులను తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ వచ్చీరాగ అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. ద్విచక్రవాహన నడారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ రెడ్డి,ఏ ఎస్ఐ వెంకట్ రెడ్డి, సర్పంచ్ గట్టయ్య, ఎంపీటీసీ రాంచంద్రమ్మ, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, మాజీ సర్పంచ్ హనుమన్న మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో.. కంటి వెలుగు ప్రారంభం

గంభీరావుపేట, ఏప్రిల్ 27 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం కొత్తపల్లి సర్పంచ్ సరళ- రాజా నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెస్ డైరెక్టర్ గొరిటి నీ నారాయణరావు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని ఘనకార్య కార్యక్రమాన్ని సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో నిరుపేదల జీవితాలలో వెలుగు నిండాయన్నారు.కంటి పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేస్తున్నారని, కంటి పరీక్షలు చేసుకున్న పలువురికి కంటి ఆపరేషన్లు అందజేసి ఈ నెలఖరిలో వారికి తీరే వచ్చే నెల నాలుగు వరకు గ్రామ ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజ నర్సు, వార్డ్ సభ్యులు, వైద్య అధికారి అఖిల్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ రాము, ఏఎన్ఎం భారతి, అసనూయ, ఆశా వర్కర్స్, సరూప దేవలక్ష్మి అరుణ వర్మ తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

హాజైన ఎంపీపీ వంగ కరుణ సర్పంచ్ సరళ

గంభీరావుపేట, ఏప్రిల్ 27 (యదార్థవాది): రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలో స్థానిక గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ వంగ కరుణ, సర్పంచ్ సరళతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులకు పెద్దపీట వేశారని రైతు బీమా రైతు బంధు వంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆదుకుంటున్న ఘనత ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. రైతులు దళారులకు ధాన్యాన్ని విక్రయించి కుంటా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గొరిటాల నారాయణరావు, పాక్స్ చైర్మన్ భూపతి సురేందర్ ఉపసర్పంచ్ రాజనర్సు, సీసీ బాబు, స్థానిక గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు సర్దూపా శాంత బాలమణి, లత, దేవేందర్, రమేష్ రాజా సాయి హామీలి సంఘం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులు సమైక్యంగా పోరాడాలి

రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.బండి విజయ్ కుమార్

మహబూబ్ నగర్, ఏప్రిల్ 27 (యదార్థవాది): టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ నాయకులతో రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తు లో సంఘం నిర్మాణం చేయాలని, జడ్ చర్ల దేవర కద్ర నియోజకవర్గం లో కమిటీ లు వేసి సంఘం అభివృద్ధి కి ప్రతి జర్నలిస్ట్ కృషి చేయాలని సూచించారు. ఇంకా పలు విషయాలపై మాట్లాడారు. గురువారం కె.సుకుమార్ కార్యాలయంలో సమావేశం జరిగింది.జిల్లా సంఘం కమిటీ లు రకాల సూచనలు, సలహాలు సూచించారు. రాబోయే కాలంలో సంఘం నాయకులు ఐక్య మత్యంతో కలిసి ఉండి సమస్య లను సాధించుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్, ఉపాధ్యక్షులు సుకుమార్, కోశాధికారి వేముగోపాల్ గౌడ్, సహాయ కార్యదర్శి రామకృష్ణ, దేవర కద్ర నియోజకవర్గ కమిటీ నాయకులు సుందర్, నాగర్ కర్నూల్ జిల్లా జర్నలిస్ట్ కొమ్ము మోహన్ తదితరులు జర్నలిస్ట్ లు ఉన్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.